




VARTHAA SAKSHAMU

RNI.Title Code: APTEL/25/A5153

# వార్త సాక్ష్యం

తెలుగు దిన పత్రిక

Editor : SAGINALA RAVI KUMAR

హైదరాబాద్, విజయవాడ సంపుటి : 01 సంచిక : 65 మంగళవారం 4 ఆగష్టు 2026 పేజీలు : 8 వెల : 2/-


## నిమ్స్‌లో రెండున్నరేళ్లలో వెయ్యి రొబోటిక్ శస్త్రచికిత్సలు పూర్తి: సీఎం రేవంత్‌రెడ్డి



నిమ్స్‌లో రెండున్నరేళ్లలో వెయ్యి రొబోటిక్ శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తి అయ్యాయని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ ఘనత సాధించినందుకు నిమ్స్ డైరెక్టర్ రాహుల్ దేవరాజ్‌తో పాటు వైద్య బృందం, నర్సింగ్ సిబ్బంది, ఆపరేషన్ థియేటర్ బృందానికి అభినందనలు తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో అత్యాధునిక వైద్య సేవలను సామాన్య ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనే ప్రజా ప్రభుత్వ సంకల్పం నెరవేరిందని వ్యాఖ్యానించారు.

## రవాణా శాఖలో అనవసర నిబంధనలు తొలగించండి



- పశుగ్రాసం కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశం
- వివిధ శాఖల పనితీరుపై ఆర్టీజీఎస్‌లో ముఖ్యమంత్రి కీలక ఆదేశాలు జారీ
- ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల పై సమీక్ష

## అయోధ్య ట్రస్ట్‌లో మరో కీలక పరిణామం.. తప్పుకున్న ఆర్ఎస్ఎస్ సీనియర్ నేత

- రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ బాధ్యతల నుంచి వైదొలిగిన భయ్యాజీ జోషి
- విరాళాల దొంగతనం వివాదం నేపథ్యంలో ట్రస్ట్‌లో కీలక మార్పులు
- అనారోగ్య కారణాలు చూపుతూ తప్పుకున్న భయ్యాజీ జోషీ
- ఆర్ఎస్ఎస్ మాజీ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన సీనియర్ నేత జోషి



## ఆరు నెలల యుద్ధానికి ముగింపు.. ఇరాన్‌తో కొత్త చర్చలు

- ఇరాన్ పై భారీ సైనిక దాడిని విరమించుకున్న ట్రంప్
- కొత్తగా చర్చలు ప్రారంభమవుతాయని ప్రకటన
- హర్మూజ్ జలసంధి, అణు నిరాయుధీకరణ పై ప్రధానంగా చర్చలు
- ట్రంప్ ప్రకటనతో పడిపోయిన అంతర్జాతీయ చమురు ధరలు



### "ఎవరి సాయం లేకుండా ఎన్నికల అఫిడవిట్ నింపగలవా"..

## సీఎం రేవంత్ పై కేటీఆర్ ఘాటు విమర్శలు

తెలంగాణలో నిరుద్యోగుల పరిస్థితి పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. రెండు లక్షల ఉద్యోగాల భర్తీపై సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. 'యూత్ డిక్లరేషన్' పేరిట కాంగ్రెస్ నిరుద్యోగులకు ఎన్నో హామీలు ఇచ్చిందని అన్నారు.



## ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కేసులో కొత్త ట్విస్ట్.. మరో మహిళతోనూ సంబంధం.. దర్యాప్తులో సంచలన నిజాలు!



- ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి కేసు దర్యాప్తులో కీలక పురోగతి
- నిందితుడి గదిలో కత్తి, రెండు ప్రేమలేఖలు స్వాధీనం
- ఏపీకి చెందిన వివాహితతో సంబంధం ఉన్నట్లు గుర్తింపు
- బాధితురాలిని కలిసిన తర్వాత ఉదయ్‌కు దూరమైన వివాహిత
- నిందితుడిని కస్టడీకి కోరనున్న పోలీసులు

## 20 లక్షల మార్క్ దాటిన 'ఇంటింటికీ తెలుగు దేశం -2026'




- ఏపీలో ఎనిమిదో రోజుకు చేరిన 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమం
- సోమవారం ఒక్కరోజే 3 లక్షలకు పైగా కుటుంబాలను కలిసిన టీడీపీ శ్రేణులు
- రెండేళ్ల పాలన విజయాలను ప్రజలకు వివరిస్తున్న నేతలు
- క్షేత్రస్థాయిలో లభిస్తున్న ఆదరణపై నారా లోకేశ్ సంతృప్తి
- కార్యకర్తలను, నాయకులకు అభినందనలు

VARTHAA SAKSHAMU RNI.Title Code: APTEL/25/A5153
వార్త సాక్ష్యం తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR



## అయోధ్య ట్రస్ట్‌లో మరో కీలక పరిణామం.. తప్పుకున్న ఆర్ఎస్ఎస్ సీనియర్ నేత

అయోధ్య రామ మందిర నిర్మాణాన్ని పర్యవేక్షిస్తున్న శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్‌లో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆర్ఎస్ఎస్ సీనియర్ నేత సురేశ్ భయ్యాజీ జోషి ట్రస్ట్ సంరక్షకుడి బాధ్యతల నుంచి వైదొలగారు. రామ మందిరానికి వచ్చిన విరాళాల దుర్వినియోగం, నిధుల మళ్లింపు ఆరోపణల పై వివాదం కొనసాగుతున్న తరుణంలో ఈ మార్పు చోటు చేసుకోవడం గమనార్హం. అయితే, తాను అనారోగ్య కారణాలతోనే పదవి నుంచి తప్పుకుంటున్నట్లు 78 ఏళ్ల జోషి స్పష్టం చేశారు. 2026 జూన్ లో వెలుగులోకి వచ్చిన విరాళాల అక్రమాల ఆరోపణలతో ట్రస్ట్ తీవ్ర విమర్శలు ఎదుర్కొంటోంది. ఈ వ్యవహారంపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) విచారణ జరిపి, ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. నగదు కానుకల నిర్వహణలో అక్రమాల కు పాల్పడిన ఎనిమిది మందిని అరెస్ట్ చేసి, వారి నుంచి దాదాపు రూ. 80 లక్షలను స్వాధీనం చేసుకున్నారు. ఈ వివాదానికి నైతిక బాధ్యత వహిస్తూ అప్పటి ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి చంపత్ రాయ్, ట్రస్టీ అనిల్ మిశ్రా ఇప్పటికే తమ పదవులకు రాజీనామా చేశారు. భయ్యాజీ జోషి 2009 నుంచి 2021 వరకు ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యదర్శిగా సుదీర్ఘకాలం పనిచేశారు. గతంలో రామజన్మభూమికి సంబంధించిన భూముల కొనుగోళ్లలో అవకతవకల ఆరోపణలు వచ్చినప్పుడు ఆయన్ను ట్రస్ట్ పాట్రన్‌గా నియమించారు. ఆయన పాత్ర ప్రధానంగా తెరవెనుక సలహాలకే పరిమితమైంది. విరాళాల వివాదం పార్లమెంటులోనూ అధికార, విపక్షాల మధ్య తీవ్ర చర్చకు దారితీయగా, పారదర్శక విచారణకు సహకరిస్తామని, విరాళాల నిర్వహణలో సంస్కరణలు చేపడుతున్నామని ట్రస్ట్ ప్రకటించింది.

## ఆరు నెలల యుద్ధానికి ముగింపు.. ఇరాన్‌తో కొత్త చర్చలు

ఆరు నెలలుగా కొనసాగుతున్న యుద్ధానికి ముగింపు పలికే దిశగా అమెరికా కీలక నిర్ణయం తీసుకుంది. ఇరాన్‌పై జరప తలపెట్టిన భారీ సైనిక దాడిని విరమించుకుంటున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. దీనికి బదులుగా సోమవారం (ఆగస్టు 3) నుంచి ఇరాన్‌తో కొత్తగా చర్చలు ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. ఈ పరిణామంతో అంతర్జాతీయంగా నెలకొన్న ఉద్రిక్తతలు కాస్త తగ్గుముఖం పట్టాయి. ఈ చర్చల్లో ప్రధానంగా హార్ముజ్ జలసంధి వివాదం, ఇరాన్ అణు నిరాయుధీకరణ అంశాలపై దృష్టి సారిస్తామని ఆదివారం ట్రంప్ విలేకరులకు చెప్పారు. ఇరాన్ అణు కార్యక్రమాన్ని అడ్డుకోవాలనే లక్ష్యంతో ఫిబ్రవరి 28న అమెరికా, ఇజ్రాయెల్ కలిసి ఇరాన్‌పై దాడులు ప్రారంభించిన విషయం తెలిసిందే. ట్రంప్ తాజా ప్రకటనతో సోమవారం ఆసియా మార్కెట్లు ప్రారంభమైన వెంటనే చమురు ధరలు తగ్గాయి. వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ బ్యారెల్ ధర 4.7 శాతం తగ్గి 80.72 డాలర్లకు పడిపోయింది. గత నెలలో దాడులు తిరిగి ప్రారంభమవడంతో యుద్ధం మళ్లీ తీవ్రమవుతుందనే ఆందోళనలు పెరిగాయి. ఇరాన్‌పై 'చాలా కఠినంగా' దాడి చేస్తామని, ఇంధన మౌలిక సదుపాయాలే లక్ష్యంగా దాడులు ఉంటాయని ట్రంప్ హెచ్చరించారు. అయితే, శనివారం ఆయన వెనక్కి తగ్గి, ఒప్పందానికి కావాల్సిన 'పరిమితులు' ఉన్నాయని పేర్కొన్నారు. సౌదీ అరేబియా, యూఏఈ, ఖతార్ వంటి మిత్రదేశాలతో పాటు, ఇరాన్ కూడా దాడిని నిలిపివేయాలని తనను కోరిందని ట్రంప్ చెప్పారు. అయితే, ట్రంప్‌ను తాము అలాంటిదేమీ కోరలేదని ఇరాన్ మీడియా ఖండించింది. ఇదిలా ఉండగా, జూన్‌లో కుదిరిన అవగాహన ఒప్పందాన్ని పునరుద్ధరించడానికి మధ్యవర్తులు ప్రయత్నిస్తున్నారని ఇరాన్ పార్లమెంట్ జాతీయ భద్రతా కమిషన్ ప్రతినిధి హసన్ ఘష్ఘవి తెలిపారు. "శత్రువు సంతకం చేసిన దానికి కట్టుబడి ఉండేలా మనం ఒత్తిడి తీసుకురావాలి" అని ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.కాగా, చర్చల ప్రకటన వచ్చినప్పటికీ, ఉద్రిక్తతలు ఇంకా చల్లారలేదు. ఆదివారం ఒమన్ తీరంలో ఒక ట్యాంకర్ సమీపంలో పేలుడు శబ్దం వినిపించినట్లు యూకే మారిటైమ్ ట్రేడ్ ఆపరేషన్స్ నివేదించింది. సిబ్బంది, నౌక సురక్షితంగా ఉన్నట్లు తెలిపింది.

## "ఎవరి సాయం లేకుండా ఎన్నికల అఫిడవిట్ నింపగలవా".. సీఎం రేవంత్ పై కేటీఆర్ ఘాటు విమర్శలు

రెండు లక్షల ఉద్యోగాల భర్తీపై సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. 'యూత్ డిక్లరేషన్' పేరిట కాంగ్రెస్ నిరుద్యోగులకు ఎన్నో హామీలు ఇచ్చిందని అన్నారు. అసెంబ్లీ సాక్షిగా జాబ్ క్యాలెండర్ విడుదల చేసి రెండేళ్లు కావస్తున్నా ఉద్యోగాల భర్తీ చేపట్టలేదని విమర్శించారు. ఉద్యోగాలు రాక తీవ్ర మనస్తాపానికి గురైన ఓ యువకుడు ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం బాధాకరమని అన్నారు. రాష్ట్రంలో సుమారు 20 వేల పోలీసు ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. అయితే ప్రభుత్వం కేవలం 7 వేల పోస్టులకే నోటిఫికేషన్ విడుదల చేసిందని ఆరోపించారు. రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. కనీసం 10 వేల పోస్టులు కూడా భర్తీ చేయలేదని విమర్శించారు. నోటిఫికేషన్లు ఇవ్వాలని నిరుద్యోగులు అడిగితే సీఎం రేవంత్ రెడ్డి "ఎండ్రిన్ తాగి చావండి" అన్నట్లుగా మాట్లాడటం బాధ్యతారాహిత్యమని మండిపడ్డారు. ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లను 'క్రిమినల్ వేస్ట్' అని సీఎం రేవంత్ సంబోధించడం బాధాకరమని కేటీఆర్ పేర్కొన్నారు. దేశంలో అత్యధిక క్రిమినల్ కేసులు ఉన్న వ్యక్తి రేవంత్ రెడ్డేనని ఆరోపిస్తూ "అసలైన క్రిమినల్ వేస్ట్ ఆయనే" అని వ్యాఖ్యానించారు. ఢిల్లీలో రాజ్యాంగ ప్రతితో తిరిగే రాహుల్ గాంధీకి తెలంగాణ నిరుద్యోగుల సమస్యలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. యూత్ డిక్లరేషన్‌లో ఇచ్చిన 24 హామీల్లో ఒక్కటీ అమలు కాలేదని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి విద్యార్హతపైనా కేటీఆర్ ప్రశ్నలు లేవనెత్తారు. ఆయన అసలు ఏం చదివారో కూడా అనుమానమేనని అన్నారు. ఎవరి సాయం లేకుండా ఎన్నికల అఫిడవిట్‌ను నింపగలరా కనీసం ఒక్క ఉద్యోగ ఇంటర్వ్యూకైనా హాజరయ్యారా అని ప్రశ్నించారు. విద్యార్థుల కష్టాలు రేవంత్‌కు ఏమాత్రం తెలియవని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కరోనా, కేంద్ర నిధుల కొరత ఉన్నా రెండు లక్షలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేశామని చెప్పారు.

# నిమ్స్‌లో రెండున్నరేళ్లలో వెయ్యి రొబోటిక్ శస్త్రచికిత్సలు పూర్తి: సీఎం రేవంత్ రెడ్డి

ప్రభుత్వ ఆస్పత్రుల్లో అత్యాధునిక వైద్య సేవలను సామాన్య ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనే ప్రజా ప్రభుత్వ సంకల్పం నెరవేరిందని వ్యాఖ్యానించారు. నిమ్స్‌లో ఇప్పటివరకు నిర్వహించిన రొబోటిక్ సర్జరీల్లో 90 శాతానికి పైగా ఆరోగ్య శ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఉచితంగా నిర్వహించడం ప్రత్యేకంగా అభినందించాల్సిన విషయమని సీఎం పేర్కొన్నారు. ఇటీవలే రెండు వేల కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలను పూర్తి చేసిన నిమ్స్, ఇప్పుడు వెయ్యి రొబోటిక్ సర్జరీల మైలురాయిని చేరుకోవటం ద్వారా కొత్త రికార్డు నెలకొల్పిందని చెప్పుకొచ్చారు. వైద్య రంగంలో నిమ్స్ మరిన్ని మైలురాళ్లు సాధించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు.

**ప్రభుత్వాస్పత్రుల్లో అత్యాధునిక వైద్య సేవలు: దామోదర**

నిమ్స్‌లో రెండున్నరేళ్లలో 1,000 రొబోటిక్ సర్జరీలు పూర్తి అయ్యాయని తెలంగాణ మంత్రి దామోదర రాజనర్సింహ వ్యాఖ్యానించారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో నిమ్స్ వైద్య బృందం మంత్రిని కలిశారు. ఈ సందర్భంగా వారిని మంత్రి దామోదర అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర మాట్లాడారు. ప్రభుత్వాస్పత్రుల్లో అత్యాధునిక వైద్య సేవలకు నిదర్శనమని పేర్కొన్నారు. ఇప్పటికే 2,000 కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలను నిమ్స్ పూర్తి చేసిందని వెల్లడించారు. దక్షిణ భారత ప్రభుత్వ రంగంలో తొలి రొబోటిక్ కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ ను నిమ్స్ చేసిందని మంత్రి దామోదర చెప్పుకొచ్చారు. 90 శాతానికి పైగా రొబోటిక్ సర్జరీలు ఆరోగ్యశ్రీ, సీఎంఆర్ఎఫ్ ద్వారా ఉచితమని తెలిపారు. యూరాలజీలో 590, గ్యాస్ట్రోలో 248, ఆంకాలజీలో 162 రొబోటిక్ సర్జరీలు జరుగుతాయని వివరించారు. ఎంఎన్‌జేలోనూ విజయవంతంగా రొబోటిక్ సర్జరీలు నిర్వహిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. కొత్త టిమ్స్, గాంధీ, ఉస్మానియాలో రొబోటిక్ ఆపరేషన్ థియేటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రపంచ స్థాయి వైద్య సేవలను అందుబాటులోకి తెస్తున్నామని మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు.

# రవాణా శాఖలో అనవసర నిబంధనలు తొలగించండి

రవాణా శాఖలో అనవసర నిబంధనలను తక్షణమే తొలగించాలని, టెక్నాలజీని పూర్తిస్థాయిలో ఉపయోగించి ప్రజలకు సులభతరమైన, అవినీతి రహిత సేవలు అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. సచివాలయంలోని ఆర్టీజీఎస్ సెంటర్‌లో సోమవారం వివిధ శాఖల పనితీరుపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రవాణా శాఖలో చేపట్టాల్సిన సంస్కరణలపై సీఎం కీలక సూచనలు చేశారు. రవాణా శాఖలో సంస్కరణలకు తీసుకుంటున్న చర్యలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. 24 గంటల్లో డీమ్డ్ రిజిస్ట్రేషన్ విధానం, ఆటోమేటెడ్ డ్రైవింగ్ టెస్టింగ్ ట్రాక్స్ ఏర్పాటు, ఫారం-5బీ వంటి పరీక్షల తొలగింపు ద్వారా అవినీతికి ఆస్కారం లేకుండా చూడవచ్చని తెలిపారు. ఈ చర్యలతో ప్రజలకు వేగవంతమైన, పారదర్శక సేవలు అందుబాటు లోకి వస్తాయని పేర్కొన్నారు. దశలవారీగా ఈ సంస్కరణలను అమలు చేసేందుకు తాము ప్రణాళిక సిద్ధం చేశామని అధికారులు చెప్పగా, వీలైనంత త్వరగా అనవసర నిబంధనలను తొలగించి, ప్రజలకు ఇబ్బందులు లేని వ్యవస్థను రూపొందించాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ సమీక్షలో రాష్ట్రంలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులపై కూడా సీఎం సుదీర్ఘంగా చర్చించారు. ఎల్ నినో ప్రభావంతో తాగునీటి ఎద్దడి తలెత్తే ప్రమాదం ఉందని, ఈ సమస్యపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. రిజర్వాయర్లలో నీటి లభ్యతను ఎప్పటికప్పుడు గమనిస్తూ, తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలన్నారు. ఎగువ రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తున్నందున కృష్ణా బేసిన్‌లోకి నీటి లభ్యత పెరిగే అవకాశం ఉందని, కృష్ణా, గోదావరి నదుల నుంచి వచ్చే వరద జలాలను సద్వినియోగం చేసుకునేలా సమర్థవంతమైన నీటి నిర్వహణ చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. వర్షాభావం కారణంగా భవిష్యత్తులో పశుగ్రాసం కొరత ఏర్పడే అవకాశం ఉందని, దీనికి అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. మున్సిపాలిటీలు, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి నాణ్యతను తరచూ పరీక్షించాలని, ల్యాబ్ నివేదికలను ప్రజలకు అందుబాటులో ఉంచాలని సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# 20 లక్షల మార్క్ దాటిన 'ఇంటింటికీ తెలుగు దేశం -2026'

తెలుగుదేశం పార్టీ (టీడీపీ) ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన "ఇంటింటికీ తెలుగుదేశం – 2026, 2 ఏళ్ల నమ్మకం, అభివృద్ధి-సంక్షేమం" కార్యక్రమం కీలక మైలురాయిని చేరుకుంది. పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వ విజయాలను ప్రజలకు వివరించే లక్ష్యంతో ప్రారంభించిన ఈ కార్యక్రమం ద్వారా ఇప్పటివరకు 20 లక్షలకు పైగా కుటుంబాలను నేరుగా కలిసినట్లు టీడీపీ ప్రకటించింది. ఎనిమిది రోజులుగా కొనసాగుతున్న ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఒక్కరోజే రాష్ట్రవ్యాప్తంగా 3 లక్షలకు పైగా ఇళ్లను టీడీపీ శ్రేణులు సందర్శించాయి. దీంతో ఈ కార్యక్రమం ద్వారా చేరిన మొత్తం ఇళ్ల సంఖ్య 20.61 లక్షలకు చేరినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. సోమవారం రాష్ట్రవ్యాప్తంగా మంత్రులు, ఎమ్మెల్యేలు, నియోజక వర్గ ఇన్‌ఛార్జ్‌లు, ప్రజాప్రతినిధులతో పాటు అన్ని స్థాయిల నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి, ప్రభుత్వ రెండేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధి, అమలవుతున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమం 20 లక్షల ఇళ్ల మార్క్‌ను దాటడంపై టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి అపూర్వ ఆదరణ లభిస్తోందని, ఇది కార్యక్రమంపై ఉన్న విశ్వాసానికి నిదర్శనమని ఆయన అన్నారు. ఈ మైలురాయిని అధిగమించడంలో కీలక పాత్ర పోషించిన పార్టీ నాయకులు, కార్యకర్తలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ పాలనపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకుంటూ ముందుకు సాగుతున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి.

# ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కేసులో కొత్త ట్విస్ట్.. మరో మహిళతోనూ సంబంధం.. దర్యాప్తులో సంచలన నిజాలు!

తోటి ట్రైనీ మహిళా ఐపీఎస్ అధికారిణిపై వేధింపుల కేసులో అరెస్టయిన ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డికి సంబంధించి దర్యాప్తులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. నగర మహిళా భద్రతా విభాగం డీసీపీ లావణ్య నాయక్ జాదవ్ నేతృత్వంలో సాగుతున్న విచారణలో నిందితుడి విపరీత ప్రవర్తన, ఇతర సంబంధాలపై కీలక ఆధారాలు లభ్యమయ్యాయి. కేసులో భాగంగా సీన్ రీకన్‌స్ట్రక్షన్ కోసం పోలీసులు అశోక్‌నగర్‌లోని ఉదయ్ కృష్ణారెడ్డి గదిలో సోదాలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఒక ల్యాప్‌టాప్, సెల్‌ఫోన్‌తో పాటు ఒక కత్తి, వేర్వేరు చేతిరాతలతో ఉన్న రెండు ప్రేమలేఖలను స్వాధీనం చేసుకున్నారు. ఈ లేఖల ఆధారంగా ఆరా తీయగా, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఓ వివాహితతో ఉదయ్‌కు సన్నిహిత సంబంధం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. 2014లో వివాహమైన సదరు మహిళ, 2023 నుంచి భర్తకు దూరంగా ఉంటున్నారు. ఈ క్రమంలోనే ఆమెకు ఉదయ్‌తో పరిచయం ఏర్పడినట్లు తెలిసింది. ఉదయ్ సూచన మేరకే ఆ మహిళ తన పాత ఉద్యోగాన్ని వదిలేసి, అశోక్‌నగర్‌లోని ఓ ఐఏఎస్ కోచింగ్ సెంటర్‌లో చేరినట్లు దర్యాప్తులో వెల్లడైంది. వీరిద్దరి మధ్య సాన్నిహిత్యం పెరిగాక, లివ్-ఇన్ రిలేషన్‌షిప్‌లో ఉందామని ఉదయ్ ప్రతిపాదించగా, చట్టబద్ధంగా విడాకులు రాకపోవడంతో ఆమె నిరాకరించినట్లు సమాచారం. ఈ కేసులో మరో కీలకమైన విషయం ఏమిటంటే.. ఈ ఏడాది ఫిబ్రవరిలో బాధితురాలైన ట్రైనీ ఐపీఎస్ అధికారిణి, సదరు వివాహితను కలిసి ఉదయ్ కృష్ణారెడ్డి విపరీత ప్రవర్తన, తనపై జరిపిన దాడుల గురించి వివరించారు. దీంతో అతడి నిజస్వరూపం తెలుసుకున్న ఆ మహిళ, అప్పటి నుంచి ఉదయ్‌కు దూరంగా ఉంటున్నట్లు పోలీసుల విచారణలో స్పష్టమైంది. బాధితురాలి గదిలోకి ఉదయ్ బలవంతంగా ప్రవేశించి ఆమె ఫోన్‌ను లాక్కున్నట్లు కూడా పోలీసులకు బలమైన ఆధారాలు లభించాయి. శిక్షణ సమయంలోనూ ఉదయ్ అతి కోపం, ప్రవర్తన కారణంగా తోటి అధికారులు మానసికంగా ఇబ్బంది పడినట్లు తెలుస్తోంది. ఈ కేసులో భాగంగా పోలీసులు ఇప్పటివరకు దాదాపు 20 మంది నుంచి వాంగ్మూలాలు సేకరించారు. కేసు లోతుల్లోకి వెళ్లి మరిన్ని వివరాలు రాబట్టేందుకు నిందితుడిని పోలీస్ కస్టడీకి తీసుకుని విచారించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

# సహజీవనం పై సుప్రీంకోర్టు సంచలన తీర్పు..

సహజీవనం అంశం పై భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చింది. సహజీవనంలో భాగస్వామిని వేధింపులకు గురి చేస్తే భారతీయ శిక్షాస్మృతి (ఐపీసీ)లోని సెక్షన్ 498-ఏ ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయవచ్చని స్పష్టం చేసింది. పెళ్లి కాలేదనే కారణంతో భర్త స్థానంలో ఉన్న వ్యక్తి వేధింపుల ఆరోపణల నుంచి తప్పించుకోలేరని పేర్కొంది. వివాహం జరగలేదన్న కారణాన్ని చూపి బాధితురాలికి చట్టపరమైన రక్షణ కల్పించకపోవడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 14కు విరుద్ధమని తెలిపింది. ఈ మేరకు జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ ఎన్.కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం తీర్పు వెలువరించింది. ఈ సందర్భంగా భర్త అనే పదానికి ధర్మాసనం విస్తృత వివరణను ఇచ్చింది. సహజీవన చేస్తున్న వ్యక్తిని భర్తతో సమానంగా పరిగణించవచ్చని తెలిపింది. ఇలాంటి వ్యక్తులు భాగస్వామిని వేధించి తప్పించుకోలేరని ధర్మాసనం పేర్కొంది. అయితే, అన్ని రకాల సహజీవనాలకు ఈ తీర్పు వర్తించదని స్పష్టం చేసింది. పెళ్లి చేసుకుంటానని నమ్మించి సహజీవనం చేస్తూ హింసకు పాల్పడిన వారికే సెక్షన్ 498-ఏ వర్తిస్తుందని వెల్లడించింది. అలాగే, ప్రాథమిక విచారణ నిర్వహించకుండా తక్షణ అరెస్టులు చేయవద్దని పోలీసులకు కఠిన ఆదేశాలు జారీ చేసింది. ఈ సందర్భంగా సెక్షన్ 498-ఏ ఉద్దేశాన్ని ధర్మాసనం వివరించింది. ఈ సెక్షన్ మహిళలను భర్త లేదా అతని కుటుంబ సభ్యుల మానసిక, శారీరక వేధింపుల నుంచి రక్షించడానికే అని గుర్తు చేసింది. అలాంటి వేధింపులు కేవలం చట్టబద్ధమైన వివాహ బంధంలోనే జరుగుతాయని భావించడం వాస్తవాలకు విరుద్ధమని వ్యాఖ్యానించింది. వివాహిత మహిళకు ఒక రకమైన రక్షణ కల్పించి, అదే తరహా సంబంధంలో ఉన్న మరో మహిళకు రక్షణ నిరాకరించడం సహేతుకం కాదని ధర్మాసనం అభిప్రాయపడింది. వ్యక్తిగత స్వేచ్ఛలో భాగంగా జీవిత భాగస్వామిని ఎంచుకునే హక్కును చట్టం గుర్తించిందని ధర్మాసనం తెలిపింది. ఆ విధంగా భాగస్వామిని ఎంచుకున్న మహిళకు చట్టపరమైన రక్షణను నిరాకరించలేమని పేర్కొంది.

# ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలి :సిపిఎం

ఆత్మకూరు ఆగస్టు 3 వార్త సాక్ష్యం

కేంద్రంలోని నరేంద్ర మోడీ, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వారి వైఫల్యాలను ఎండ గడుతూ వస్తున్న సవాల్ల ను అధికమిస్తూ ముందుకు సాగాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వి. యేసు రత్నం,పట్టణ కార్యదర్శి ఏ రణధీర్ కోరారు. సోమవారం పట్టణంలోని సుదర్శన వర్మ భవన్ నందు సిపిఎం పార్టీ పట్టణ కమిటీ సమావేశం పట్టణ నాయకులు డి.రామ్ నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు అంతర్జాతీయంగా ప్రజలు అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నారని, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఏకపక్షంగా ఒక దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీసే విధంగా దేశంలో ప్రధాని మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత మతోన్మాద భావాజాలాన్ని ప్రజలపై రుద్దుతున్నారని అన్నారు. మతోన్మాదం కారణంగా సామాజిక విధ్వంసం జరిగే ప్రమాదం ఉందన్నారు. ఇటువంటి ప్రజా వ్యతిరేక మతోన్మాద విధానాలకు దీటుగా ఎదుర్కోవాలని అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యలు గాలికి వదిలి హిందూ మతం పేరుతో కొనసాగుతున్న సనాతన ధర్మాన్ని భుజానికి ఎత్తుకుందని విమర్శించారు. అభివృద్ధి పేరుతో రాష్ట్రంలో లక్షలాది



ఎకరాలు భూసేకరణ పేరుతో రెండు పంటలు పండే సారవంతమైన భూములను బలవంతంగా తీసుకొని రైతాంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టారని అన్నారు. ప్రజల వద్దకు వెళ్లి స్థానిక సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేసి సిపిఎం గొంతుకను ప్రజలలో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఇటువంటి పాలక ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకిస్తూ ప్రజలందరినీ ఉద్యమాలలో భాగస్వాములను చేయాల్సిన బాధ్యత సిపిఎం పార్టీ నాయకులు కార్యకర్తలపై ఉందన్నారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ పట్టణ నాయకులు ఏ సురేంద్ర, జి నాగేశ్వరరావు, వీరన్న, షేక్ ఇస్మాయిల్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావును వెంటనే పార్టీ నుండి సస్పెండ్ చేయాలి

-పినపాక మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు పేరం వెంకటేశ్వరరావు

భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 3 వార్త సాక్ష్యం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మాజీ ఎమ్మెల్యే, భద్రాద్రి జిల్లా బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షుడు రేగా కాంతారావు పై హైదరాబాద్ పంజాగుట్ట పోలీస్ స్టేషన్ లో ఓ యువతి ఇచ్చిన ఫిర్యాదుతో లైంగిక వేధింపుల కేసు నమోదైన సంగతి తెలిసిందే. గత నెల 26వ తేదీన ఎఫ్ఐఆర్ నెం. 589/2026 ద్వారా బీఎన్ఎస్ చట్టంలోని 69, 351(2) సెక్షన్ల కింద పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇట్టి విషయంపై బిఆర్ఎస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఇంకా ఈ విషయంపై స్పందించకపోవడం పలు అనుమానాలకు దారి తీస్తున్నాయని, మహిళల గౌరవం, భద్రతకు సంబంధించిన అంశాల్లో ఎలాంటి ద్వంద్వ వైఖరి ఉండకూడదని పినపాక మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు పేరం వెంకటేశ్వరరావు సోమవారం పేర్కొన్నారు. గతంలో మాజీ ఉప ముఖ్యమంత్రి రాజయ్య పై




ఇలాంటి ఆరోపణలు వచ్చిన వెంటనే పదవి నుండి తొలగించిన విషయాన్ని గుర్తు చేస్తూ, అదే ప్రమాణాలను రేగా కాంతారావు విషయంలో కూడా సమానంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు

# ఇంటింటికీ కూటమి ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందించడమే ఆశయం





-ప్రజలతో నందికొట్కూర్ ఎమ్మెల్యే గిత్త. జయసూర్య ముఖాముఖి

పాములపాడు ఆగస్టు 3 వార్త సాక్ష్యం

పాములపాడు మండల పరిధిలోని,కృష్ణరావుపేట గ్రామంలో సోమవారం నిర్వహించిన "రెండేళ్ల సంక్షేమ అభివృద్ధి" డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమంలో నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త.జయసూర్య పాల్గొన్నారు. ముందుగా టిడిపి పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యేను ఆహ్వానం పలికారు అనంతరం ఇంటింటికి తిరుగుతూ కూటమి ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ ఫలాలపై గ్రామీణ ప్రాంత ప్రజలకు వివరించారు అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే గిత్త.జయసూర్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ప్రజల వద్దకే సుపరిపాలన అంటూ ప్రజలను కలిసి కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి వివరించి, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి హామీ ఇచ్చారు. ప్రజల ఆశీర్వాదం, విశ్వాసంతో కృష్ణారావుపేట గ్రామం మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పాములపాడు మండల కన్వీనర్ జి.రవీంద్రారెడ్డి, మండల కార్యదర్శి మిట్టకందాల గ్రామ మాజీ సర్పంచ్ జి.హరిప్రసాద్ యాదవ్, పాములపాడు సొసైటీ చైర్మన్ సి.గోవిందు, మద్దూరు సొసైటీ చైర్మన్ వాడాల జనార్దన్ రెడ్డి, రాష్ట్ర యాదవ కార్పొరేషణ్ డైరెక్టర్ కడియం వెంకటేశ్వర్లు యాదవ్, డివిఎంసి మెంబర్ లింగాల నాగరాజు, తెలుగు యువత మండల అధ్యక్షుడు షేక్.కరీం భాష, జూటూరు హఫీజ్, పూసల కృష్ణ, లింగాల మాజీ సర్పంచ్ మల్లేశ్వర్ రెడ్డి, చెలిమిల్ల మాజీ సర్పంచ్ ఆదినారాయణ, తుమ్మలూరు మాజీ సర్పంచ్ వరప్రసాద్, ఎస్సై పి.తిరుపాలు, ఎంఈఓ-2 బి.గోపాల్, కూటమి నాయకులు గ్రామ నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# రైతులను కరువుకు బలిచేస్తున్న ప్రభుత్వం- మొద్దు నిద్ర మానుకోవాలి

-నందికొట్కూరు మండలాన్ని వెంటనే కరువు మండలంగా ప్రకటించాలి

-తహసీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ ధర్నా

-ప్రభుత్వంపై పిక్కిలి వెంకటేశ్వర్లు ధ్వజం

నందికొట్కూరు ఆగస్టు 3 వార్త సాక్ష్యం

వర్షాభావం లేక నందికొట్కూరు మండలంలో రైతాంగం విలవిలలాడుతుంటే ప్రభుత్వం మాత్రం ప్రేక్షకపాత్ర పోషిస్తోందని సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ నంద్యాల జిల్లా కార్యదర్శి పిక్కిలి వెంకటేశ్వర్లు తీవ్రస్థాయిలో విమర్శించారు. పంటలు ఎండిపో తున్నా, రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నా పాలకుల్లో చలనం లేకపోవడం అత్యంత దురదృష్ట కరమని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ ఆధ్వర్యంలో నందికొట్కూరు తహసీల్దార్ కార్యాలయం ఎదుట భారీ ధర్నా నిర్వహించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ సోమేశ్వరికి రైతుల సమస్యలు, కరువు పరిస్థితులపై వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమానికి కాటేపోగు సోమన్న అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పిక్కిలి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, నందికొట్కూరు మండలాన్ని వెంటనే కరువు మండలంగా ప్రకటించి రైతులను ఆదుకో వాలని డిమాండ్ చేశారు. వ్యవసా యానికి పెట్టిన పెట్టుబడి మొత్తం వృధా అయింది అని, రైతు కుటుం బాలు తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపో యాయని అన్నారు. అధికార యంత్రాంగం క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని వెంటనే అంచనా వేసి నివేదికలను ప్రభుత్వానికి పంపాలని కోరారు. ప్రతి రైతుకు పూర్తి స్థాయిలో పంట నష్టపరిహారం చెల్లిం చాలని, బ్యాంకు రుణాలను రీషెడ్యూల్ చేసి వడ్డీ మాఫీ చేయాలని, ఇన్‌పుట్ సబ్సిడీని వెంటనే విడుదల చేయాలని, వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ



పనులు విస్తృతంగా కల్పించాలని డిమాండ్ చేశారు. రైతుల కన్నీళ్లను ప్రభుత్వం తుడవకపోతే ఆ కన్నీళ్లు పాలకులకు రాజకీయంగా సమాధానం చెబుతాయి అని హెచ్చరిం చారు. రైతుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరిం చకపోతే మండల, జిల్లా కేంద్రాల్లో ఆందోళనలను మరింత ఉధృతం చేసి, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ పెద్దఎత్తున ఉద్యమాలు చేపడతా మని స్పష్టం చేశారు. ధర్నా అనంతరం డిప్యూటీ తహసీ ల్దార్‌కు వినతిపత్రం సమర్పించి, రైతాంగాన్ని ఆదుకునే చర్యలను తక్షణమే ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కాటేపోగు.సోమన్న. జూపాడు బంగ్లా మండల కార్యదర్శి పి నరసింహులు వేల్పుల ఏసన్న. పిక్కిలి మాధవ నాయుడు వడ్డే శ్రీరాములు రైతు సంఘంనాయకులు, ఏబీఎన్ పాలెం సుధాకర్ రాముడు బి రామ నాయుడు కమ్మరి.లక్ష్మీనారాయణ మహిళ రైతులు సుబ్బమ్మ రమణమ్మ.కార్యకర్తలు, రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజాసంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పౌష్టికాహారం తోనే తల్లులు ఆరోగ్యం



కొత్తపల్లి ఆగస్టు 3 వార్త సాక్ష్యం

గ్రామాల్లో ఉన్న మహిళలు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల పుట్టబోయే పిల్లలు తల్లులు ఆరోగ్యంగా ఉంటారని ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగేశ్వరమ్మ, కుమారి హెల్త్ సూపర్వైజర్ దేవకర్ణమ్మ తెలిపారు. సోమవారం మండల కేంద్రమైన కొత్తపల్లి అంగన్వాడీ కేంద్రం నందు ప్రపంచ తల్లి వారోత్సవాల కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బాలింత గృహసందర్శన. చేసి ముర్రు పాల ప్రాముఖ్యత గురించి అవగాహనకల్పించడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న అంగన్వాడి కేంద్రాలలో ఇస్తున్న పౌష్టికాహారంతో ఆరోగ్యం అన్నారు. ప్రతిరోజు తీసుకుంటున్న ఆహారంలో పౌష్టికాహారం ఉండే విధంగా మహిళలు చూసుకోవాలి అన్నారు. మనం తీసుకుంటున్న పౌష్టికాహారం ద్వారానే పుట్టబోయే పిల్లలు తల్లులు ఆరోగ్యంగా ఉంటారన్నారు. పుట్టిన పిల్లలకు ముర్రుపాలు తాపడం వల్ల రోగాలు రాకుండా ఉంటుంది అన్నారు. తల్లిపాలే పిల్లలకు తాపించాలని డబ్బా పాలు వద్దు అన్నారు. ఈ సందర్భంగా బాలింతలకు పాలు, గుడ్లు, బ్రెడ్లు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రవణమ్మ, మరియమ్మ, శేషమ్మ, విజయమ్మ ఆశా వర్కర్లు విద్య సిబ్బంది మహిళలు పాల్గొన్నారు.

## జిల్లాలోఫలించిన ఎమ్మెల్యే పాయం కృషి

-సింగరేణి సంస్థకే ఓసి -2 డిప్ సైట్ కేటాయింపు



భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 3 వార్త సాక్ష్యం

మణుగూరు ఓసి -2 డిప్ సైట్ బ్లాక్ ను నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేక శ్రద్ధ పెట్టి మణుగూరు మనుగడ కోసం ముఖ్యమంత్రి మరియు రాష్ట్ర మంత్రులను కలిసి సింగరేణి సంస్థకే ఓసి-2 డిప్ సైట్ ను కేటాయించాలని పలుమార్లు చేసిన విజ్ఞప్తి మేరకు రాష్ట్ర ప్రభుత్వం డిప్ సైట్ ను సింగరేణికే కేటాయించింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారికి మరియు రాష్ట్ర మంత్రులు ముఖ్యమంత్రి కి మణుగూరు భవిష్యత్ ను ఇంకా 20 సంవత్సరాలు పెంచినందుకు కృషి చేసిన నియోజకవర్గం ప్రజల తరపున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## శ్రీశైలం ఆలయ ప్రాంగణం లో సాంస్కృతిక కార్యక్రమాలు




శ్రీశైలం ఆగస్టు 3 వార్త సాక్ష్యం

శ్రీశైలం దేవస్థానంలో ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమంలో సోమవారం డి. లక్ష్మీ మహేష్‌భాగవతారిణి, కర్నూలు వారిచే ' పార్వతీకల్యాణం' పై హరికథాగానం ఏర్పాటు చేయడం జరిగిందని ఆలయ కమిటీ అధికార నిర్వాహకులు తెలియజేశారు ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద సాయం కాలం నుండి హరికథాగానం నిర్వహించార ఈ కార్యక్రమానికి కీబోర్డు సహకారాన్ని రామలింగయ్య, , తబలా,బి. వెంకటేష్ అందించనున్నారు. ఈ నిత్య కళారాధనలో ఆయా రోజులలో హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేసి భక్తాదు లకు, స్వామి అమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగా లని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన నిర్వహించడం జరుగుతుందని ఆలయ కార్య నిర్వాహణ అధికారులు తెలిపారు.

VARTHAA SAKSHAMU
వార్త సాక్ష్యం
తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR


## పారు మంచాల గ్రామంలో.. పొలం సమస్యపై మండల తాసిల్దార్ కు సిపిఐ నాయకులు వినతిపత్రం



నందికొట్కూరు ఆగస్టు 3 వార్త సాక్ష్యం

ప్రజా సమస్యల పరిష్కార వేదికగా జిల్లా అధికారుల ఆదేశాల మేరకు సోమవారం జూపాడుబంగ్లా మండలం తహసిల్దారు కార్యాలయంలో పారుమంచాల గ్రామంకు సంబంధించిన సర్వే నంబర్: 890 లో గల రెవిన్యూ సమస్యను గురించి అర్జీదారుడు షేక్ రసూల్ మియా తో కలసి ఆత్మకూరు తాలూకా సిపిఐ కార్యదర్శి. టి. ప్రతాప్,సిపిఐ నాయకులు షేక్.దూద్ పీరా, పిజిఆర్ఎస్ కార్యక్రమంలో, జూపాడు బంగ్లా మండల తహసిల్దార్ కు వినతి పత్రం అందజేయడం జరిగిందని అన్నారు ప్రజా సమస్యల కోసం ఏర్పాటుచేసిన పి జి ఎస్ కార్యక్రమంలో ప్రతి ఫిర్యాదుదారుడికి అధికారులు న్యాయం చేసే విధంగా ముందు ఉండాలని సిపిఐ పార్టీ నాయకులు తెలియజేశారు.

## అవయవదానమే జీవనదానం



బాపట్ల ఆగస్టు 3 వార్త సాక్ష్యం

అవయవదానం ద్వారా పలువురికి కొత్త జీవితం అందించే అవకాశముందని, ప్రజలు స్వచ్ఛందంగా ఈ మహత్తర కార్యక్రమంలో భాగస్వాములు కావాలని వైద్య నిపుణులు పిలుపునిచ్చారు. అవయవదాన పక్షోత్సవాల సందర్భంగా బాపట్ల ఏరియా ప్రభుత్వ వైద్యశాలలో అవయవదాన నమోదు కేంద్రాన్ని ప్రారంభిస్తూ అవగాహన కరపత్రాలను సోమవారం విడుదల చేశారు.ఈ సందర్భంగా ప్రాంతీయ ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్, అవయవదాన సంఘం జిల్లా అధ్యక్షుడు డా. కే. సిద్ధార్థ మాట్లాడుతూ అవయవాల కొరత కారణంగా దేశవ్యాప్తంగా ప్రతిరోజూ పలువురు ప్రాణాలు కోల్పోతున్నారని, రాష్ట్రంలో వేలాది మంది అవయవ మార్పిడి కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. మరణానంతరం అవయవదానం చేయడం ద్వారా అనేక మంది జీవితాల్లో వెలుగులు నింపవచ్చని పేర్కొన్నారు.అవయవదాన సంఘం జిల్లా కార్యదర్శి డా. పి.సి. సాయిబాబు మాట్లాడుతూ ఈ నెల 3 నుంచి 15వ తేదీ వరకు ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ప్రభుత్వ వైద్యశాలలో ప్రత్యేక నమోదు కేంద్రం పనిచేస్తుందని చెప్పారు. అవయవదానం చేయదలిచిన వారు ఆధార్ నంబర్, రక్తగ్రూపు వివరాలు, సెల్‌ఫోన్‌తో వచ్చి నమోదు చేసుకుని ధ్రువీకరణ పత్రాన్ని పొందవచ్చని వివరించారు. కార్యక్రమంలో వైద్యులు డా. శివ మనోజ్, డా. సౌందన్య, నర్సింగ్ సూపరింటెండెంట్ వరలక్ష్మి, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



రెంటచింతల ఆగస్టు 3 వార్త సాక్ష్యం

రాష్ట్ర ప్రభుత్వం 12వ పే రివిజన్ కమిషన్ (పీఆర్సీ)ని వెంటనే నియమించి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని యూటీఎఫ్, ఎస్టీయూ నాయకులు డిమాండ్ చేశారు.రెంటచింతలలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, పీఆర్సీ ఏర్పాటు ఇప్పటికే జాప్యమైందని, దీనివల్ల ఉద్యోగులు ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలను తక్షణమే విడుదల చేయడంతో పాటు ఉద్యోగులందరికీ సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి త్వరితగతిన నిర్ణయాలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో యూటీఎఫ్ నాయకులు డాక్టర్ చిన్నమ్మ, నాసరయ్య, ఎస్టీయూ జిల్లా కౌన్సిలర్లు అమలబాబు, లేళ్ల శ్రీనివాసరావు, సిలార్ తదితరులు పాల్గొన్నారు.

## సిరివెళ్ల మండలంలో ఇసుకపల్లిలో నేటి నుండి తితిదే ధార్మిక కార్యక్రమాలు





-డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, తి.తి.దే.

నంద్యాల ఆగస్టు 3 వార్త సాక్ష్యం

తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఆధ్వర్యంలో శిరివెళ్ళ మండలం, ఇసుకపల్లి గ్రామంలోని శివరామాలయంలో నేటి నుండి శనివారం వరకు ప్రతిరోజు సాయంత్రం 6-00 గం. నుండి మూడు రోజుధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే భజన కార్యక్రమాలు, శుక్రవారం గోపూజ మరియు కుంకుమార్చన, శనివారం భజన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఉమ్మడి కన్వీనర్ విల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. దేవాలయంలో కరపత్రాలను స్థానిక భక్త సమాజంతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మంలో స్థానిక భక్త సమాజం సభ్యులు కొత్తపు నరసింహారెడ్డి, లింగాల వెంకట నారాయణ రెడ్డి, ఎన్. వెంకట సుబ్బారెడ్డి, యం.వెంకటశివుడు యాద వ్, ఎన్. శ్రీనివా సులు యాదవ్, ఎల్. వెంకటేశ్వర్లు యాదవ్, పి. రమణమూర్తి యాదవ్, కె. సుబ్రహ్మణ్యం, కె. సుబ్రహ్మణ్యం శెట్టి, యం. వెంకటేశ్వర్లు యాదవ్, కె. పుల్లమ్మ, కె. పార్వతి, ఎన్. రాములమ్మ, యం. రామలక్ష్మమ్మ, ఎన్. లక్ష్మిదేవి, పి. చిన్న లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు



## కరివెన జెడ్పీ హైస్కూల్‌లో శక్తి యాప్, మహిళల భద్రత, సైబర్ నేరాలపై అవగాహన





-ఏఎస్ఐ షేక్ నూర్ మహమ్మద్

ఆత్మకూరు ఆగస్టు 3 వార్త సాక్ష్యం

నంద్యాల జిల్లా పోలీసు సూపరింటెండెంట్ సునీల్ షోరాణ్ ఐపీఎస్,ఆత్మకూరు డీఎస్పీ ఆర్. రామాంజి నాయక్, ఆదేశాలతో ఆత్మకూరు అర్బన్ సీఐ, ఓ. మహేశ్వర్ రెడ్డి పర్యవేక్షణలో ఆత్మకూరు పోలీస్ సబ్ డివిజన్ శక్తి టీమ్ బృందం ఆధ్వర్యంలో సోమవారం మండల పరిధిలోని కరివేన గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు శక్తి యాప్, మహిళల భద్రత, సైబర్ నేరాల నివారణ, రోడ్డు భద్రత అంశాలపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళల రక్షణ కోసం ప్రవేశపెట్టిన శక్తి యాప్ ప్రాముఖ్యతను వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో శక్తి యాప్‌ను ఎలా ఉపయోగించాలి, శక్తి యాప్ వాట్సాప్ నంబర్ 7993485111 ద్వారా ఎలా సహాయం పొందవచ్చో వివరించారు. మహిళలు, బాలికలు వేధింపులు, ఈవ్‌టీజింగ్ లేదా ఇతర నేరాలకు గురైనప్పుడు భయపడ కుండా వెంటనే 112కు కాల్ చేయడం లేదా శక్తి యాప్ ద్వారా పోలీసులను సంప్రదించాలని సూచించారు. విద్యారు ్ధలకు పోక్సో చట్టం, బాల్య వివాహాల నిషేధం, బాలలపై జరిగే నేరాల నివారణ, 1098 చైల్డ్ హెల్ప్‌లైన్ సేవలపై అవగాహన కల్పించారు.18 సంవత్సరాల లోపు బాలికలకు వివాహాలు చేయడం చట్టవిరుద్ధమని, అలాంటి సంఘటనలు తెలిసిన వెంటనే 1098 లేదా 112కు సమాచారం అందించాలని తెలిపారు.సైబర్ నేరాలపై మాట్లాడు తూ ఫేక్ కాల్స్, నకిలీ లింకులు, ఏపీకే, ఫైళ్లు, ఓటీపీలు, బ్యాంకు వివరాలు ఎవరికీ ఇవ్వకూడదని హెచ్చరించారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని, అలాగే ఉమెన్ హెల్ప్‌లైన్--181, పోలీస్ ఎమర్జెన్సీ--112, 100 సేవలను అవసరమైనప్పుడు వినియోగించాలని సూచించారు. మహిళలకు అందుబాటులో ఉన్న వన్ స్టాప్ సెంటర్ సేవల గురించి కూడా వివరించారు.రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ 18 సంవత్సరాల లోపు మైనర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ మోటార్ సైకిళ్లు నడపరాదని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, అలాంటి వారిపై భారీ జరిమానాలు, జైలు శిక్షలు విధించే అవకాశం ఉందని తెలిపారు. అదేవిధంగా విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యా యులను గౌరవిస్తూ క్రమశిక్షణతో చదువుకోవాలని, విద్యే జీవితాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లే శక్తివం తమైన సాధనమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.ఎస్. సనావుల్లా ,ఇన్‌చార్జి హెచ్ఎం రామిరెడ్డి, ఉపాధ్యాయులు ఇబ్రాహీం, శక్తి టీమ్ బృందం ఏఎస్ఐ,షేక్ నూర్ అహమ్మద్, మహిళా హోంగార్డు సుప్రియ, కరివెన సచివాలయం నాగలక్ష్మి పాల్గొని విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.

## నంద్యాల - చెన్నై మధ్య రైలు అనుసంధానం చేయండి

-లోక్ సభలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.

నంద్యాల ఆగస్టు 3 వార్త సాక్ష్యం



నంద్యాల - చెన్నై మధ్య రైలు ప్రయాణం అనుసంధానం చేయాలని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి భారత పార్లమెంట్ ద్వారా కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ ను కోరారు. నంద్యాల, మార్కాపురం ఆంధ్రప్రదేశ్ సమీప ప్రాంతాల మధ్య చెన్నైతో మెరుగైన రైలు అనుసంధానం కోరుతూ ప్రభుత్వానికి వినతులు అందాయా, అలా అయితే, దాని వివరాలు తెలుపాలని,చెన్నైని నంద్యాల, సమీప ప్రాంతాలతో కలిపే ప్రత్యక్ష రైలు సర్వీసును ప్రవేశపెట్టే సాధ్యాసాధ్యాలను భారత ప్రభుత్వం పరిశీలించాలని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. నంద్యాల ప్రాంతానికి, చెన్నైకి మధ్య రైలు అనుసంధానాన్ని మెరుగుపరచడానికి తీసుకున్న లేదా ప్రతిపాదించిన చర్యల వివరాలు తెలుపాలనీ, నంద్యాల, కడప, తిరుపతి మీదుగా చెన్నై రైలు ప్రయాణం అనుసంధానం మా ప్రాంత అభివృద్ధికి దోహదపడుతుందని, కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి భక్తులకు కూడా ఎంతో ఉపయోగం అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కేంద్ర రైల్వే శాఖ మంత్రి దృష్టికి తెచ్చారు. లోక్ సభలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రశ్నకు కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వనీ వైష్ణవ్ జవాబు.రైల్వేలు, సమాచార ఒ ప్రసార, ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక శాఖల మంత్రినుండి ప్రస్తుతం, నంద్యాల-మార్కాపూర్ రోడ్ స్టేషన్లు రెండూ 18 రైలు సర్వీసుల ద్వారా విజయవాడకు అనుసంధానించబడి ఉన్నాయని, అక్కడి నుండి 158 రైలు సర్వీసుల ద్వారా చెన్నైకి అనుసంధానించబడి ఉందని, నంద్యాల-మార్కాపూర్ రోడ్-విజయవాడ సెక్షన్, విజయవాడ-చెన్నై సెక్షన్లకు సేవలు అందిస్తున్న రైళ్ల జాబితాలు ఈ క్రింది విధంగా ఉన్నాయన్నారు

# ఆత్మకూరు గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం పరిశీలన







-రైతులుసాగు చేసిన పంటల పర్యవేక్షణ
-ఎల్ నినో ద్వారా ఏర్పడిన వాతావరణ పరిస్థితులపై రైతులకు అవగాహన కార్యక్రమం
-ఆత్మకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు కే. హేమలత

ఆత్మకూరు ఆగస్టు 3 వార్త సాక్ష్యం

మండల పరిధిలోని బాపనంతపురం శ్రీపతిరావు పేట ముష్టపల్లి గ్రామీణ ప్రాంతాలలో ఖరీఫ్ సీజన్లో రైతన్నలు సాగుచేసిన పంట పొలాలను సోమవారం నంద్యాల జిల్లా ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్త డాక్టర్. మంజునాథ్ ప్రస్తుతం ఏర్పడిన వర్షభావ పరిస్థితులలో సాగు చేసిన పంటలను కాపాడుకోవడానికి రైతులు ఒక లీటర్ నీటికి 20 గ్రాముల చొప్పున యూరియా కలిపి కానీ (లేదా) పొటాషియం నైట్రేట్ ద్రావణాన్ని కానీ పిచికారి చేసుకొని తాత్కాలికంగా పంటలను కాపాడుకోవచ్చని తెలపడం జరిగింది. అదేవిధంగా పంట ఇంకా వేయని రైతులు తక్కువ కాల పరిమితి మరియు తక్కువ నీటి అవసరం ఉన్న పంటలను వేసుకోవాలని సూచించడం జరిగింది. ఇందులో భాగంగా శాస్త్రవేత్త డాక్టర్ ఫరీదా మాట్లాడుతూ..వాతావరణ శాఖ వ్యవసాయ శాఖ ద్వారా ఇస్తున్న సమాచారాన్ని బట్టి పంటల సాగు చేసుకోవాలని, అధిక పెట్టుబడి అవసరమయ్యే పంటలు వేసుకోకూడదని, ఇలాంటి వాతావరణ పరిస్థితులను తట్టుకొని పెరగగలిగే కొర్ర, ఉలవలు, జొన్న వంటి పంటలు వేసుకోవాలని తెలపడం జరిగింది అదేవిధంగా రైతులు అధిక మోతాదులో రసాయనకి ఎరువులు వాడి తమ సాగు ఖర్చు పెంచుకోకుండా, ప్రకృతి వ్యవసాయం లాంటి విధానాలను పాటించాలని తెలపడం జరిగింది మరియు డాక్టర్ జయ చంద్రా రెడ్డి మాట్లాడుతూ రైతులు అధిక మోతాదులో రసాయనకి ఎరువులు వాడకుండా, భూసార పరీక్ష ఫలితాలను అనుసరించి ఎరువులు వేసుకోవాలని సూచించడం జరిగింది. అలాగే సహాయ వ్యవసాయ సంచాలకులు కే. హేమలత మాట్లాడుతూ రైతులు వరి, మిరప, మొక్కజొన్న లాంటి అధిక నీటి అవసరం ఉన్న పంటలు కాకుండా తక్కువ కాలపరిమితి మరియు తక్కువ నీటితో పెరగ గలిగే కొర్ర, జొన్న, మినుము వంటి పంటలు సాగు చేసుకోవాలని తెలపడం జరిగింది. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో చెరువులు నిండి సాగునీరుపారుదల వచ్చే అవకాశం తక్కువగా ఉందని కాబట్టి రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలని తెలపడం జరిగింది. అదేవిధంగా ఇప్పటికి సాగు చేసుకున్న రైతులు పంటల బీమా నమోదుకు ఈనెల 15వ తేదీ వరకు అవకాశం ఉందని రైతులు తప్పనిసరిగా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలపడం జరిగింది. అలాగే రైతులకు రాయితీ పై మినుము విత్తనాలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి నాగ ఉమా మహేష్, సతీష్ కుమార్, గ్రామ వ్యవసాయ సహాయకులు షఫీ, శివ శంకర్ నాయక్, జయ శ్రీ గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు

# పెద్ద చెరువు అభివృద్ధితో నంద్యాల ప్రజలకు మెరుగైన సౌకర్యాలు





-చెరువుల పరిరక్షణతో పాటు పట్టణాభివృద్ధికి ప్రాధాన్యం
-రూ.3.50 కోట్లతో వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, సోలార్ లైటింగ్ పనులకు శంకుస్థాపన
-రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి

నంద్యాల, ఆగస్టు,3 వార్త సాక్ష్యం

నంద్యాల పట్టణంలోని ఎస్‌బీఐ కాలనీ పెద్ద చెరువు కట్ట వద్ద అమృత్ ట్యాంక్ పథకం కింద రూ.3.50 కోట్ల వ్యయంతో చేపట్టనున్న 2.5 కిలోమీటర్ల వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, సోలార్ లైటింగ్ తదితర అభివృద్ధి పనులకు రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్, జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సోమవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ మాట్లాడుతూ, పెద్ద చెరువు అభివృద్ధి పనులు పూర్తయిన అనంతరం నంద్యాల ప్రజలకు మెరుగైన వాకింగ్, ఆరోగ్య పరిరక్షణ, వినోద సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. నంద్యాల పట్టణ అభివృద్ధిలో భాగంగా టౌన్ హాల్ పరిసరాల్లో పార్కుల ఏర్పాటు, పోలీస్ స్టేషన్లు, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, డిగ్రీ కళాశాలలు, నేషనల్ కళాశాల వంటి విద్యా, పరిపాలనా మౌలిక వసతులు అభివృద్ధి చెందడం వల్ల ప్రజలకు మెరుగైన సేవలు అందుతున్నాయని పేర్కొన్నారు. ఒకప్పుడు నంద్యాల ప్రాంత ప్రజలు తాగునీటి కోసం కుందూ నది, దూర ప్రాంతాల బావులపై ఆధారపడాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. అనంతరం కే.సి. కెనాల్ ద్వారా సాగు, తాగునీటి సౌకర్యాలు అందుబాటులోకి రావడంతో ఈ ప్రాంత అభివృద్ధికి కొత్త దిశ ఏర్పడిందన్నారు. 1999లో నూనెపల్లె, మూలసాగరం తదితర గ్రామాలను మున్సిపాలిటీలో విలీనం చేయడంతో ప్రభుత్వ నిధులు అందుబాటులోకి వచ్చాయని, భూగర్భ జలాల వినియోగం, బోరుబావులు, ఇతర మౌలిక సదుపాయాలు గణనీయంగా మెరుగుపడ్డాయని



తెలిపారు. జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, నంద్యాల పట్టణానికి జీవనాధారాలైన చిన్న చెరువు, పెద్ద చెరువులను పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. చెరువుల్లో నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంపొందిస్తూ, భూగర్భ జలాలను పునరుద్ధరించేలా చర్యలు చేపట్టడంతో పాటు భవిష్యత్ తరాలకు ఈ నీటి వనరులను భద్రంగా అందించాల్సిన అవసరం ఉందన్నారు. పెద్ద చెరువు అభివృద్ధి పనుల్లో భాగంగా వాకర్ల కోసం ఆధునిక వాకింగ్ ట్రాక్, ఓపెన్ జిమ్, సోలార్ లైటింగ్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ప్రజల భద్రత దృష్ట్యా సీసీ కెమెరాలను జిల్లా కేంద్ర నియంత్రణ వ్యవస్థకు అనుసంధానం చేయనున్నట్లు వెల్లడించారు. ప్రజల నుంచి వచ్చిన తాగునీటి సదుపాయం, ఎన్‌జీఓస్ కాలనీకి అనుసంధానంగా వంతెన నిర్మాణం, మరుగుదొడ్ల ఏర్పాటు వంటి ప్రతిపాదనలను కూడా పరిశీలించి, బడ్జెట్‌కు అనుగుణంగా అమలు చేస్తామని కలెక్టర్ తెలిపారు. వాకర్స్ అసోసియేషన్ సహకారంతో పెద్దఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడతామని, వేప, ఉసిరి, మారేడు, రావి వంటి ఔషధ, నీడనిచ్చే మొక్కలను అటవీ శాఖ ద్వారా ఉచితంగా అందజేస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వం అభివృద్ధి పనులు చేపట్టడమే కాకుండా వాటి నిర్వహణలో కూడా ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమన్నారు. చెరువులు, రోడ్లు, డ్రెయిన్లు వంటి ప్రజా ఆస్తులను ప్రతి ఒక్కరూ తమ సొంత ఆస్తుల్లా భావించి సంరక్షించాలని, నీటి వనరుల్లో చెత్త వేయకుండా సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. నంద్యాల పట్టణంలో వెడల్పాటి రహదారులు, డివైడర్లలో మొక్కల పెంపకం, చివరి కాలనీల వరకు రోడ్లు, డ్రెయినేజీ అనుసంధానం, కమ్యూనిటీ మరుగుదొడ్ల నిర్మాణం, ఘన వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణ వంటి అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా కొనసాగు తున్నాయని తెలిపారు. బల్క్ వేస్ట్ జనరేటర్ల వద్ద బయో డైజెస్టర్ల ఏర్పాటు ద్వారా కంపోస్ట్ తయారీకి చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. "స్వచ్ఛ నంద్యాల" సాధనలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్, నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న, అధికారులు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికల కమిషన్ ఆదేశాలతో బీఎల్ఓ లకు మొబైల్ పవర్ బ్యాంక్ పంపిణీ

-ఓటర్ల జాబితాను పకడ్బందీగా నిర్వహించేందుకు విధులు నిర్వహించాలి
-ఆత్మకూరు తాసిల్దార్ రత్న రాధిక

ఆత్మకూరు ఆగస్టు 3 వార్త సాక్ష్యం

రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు బూతు స్థాయి అధికారులకు మరియు సూపెర్వైసోర్స్ లకు కొత్త గా మొబైల్ పవర్ బ్యాంకు పంపిణీ చేసే విధంగా ప్రత్యేక చొరవ తీసుకోవడం జరిగిందని ఆత్మకూరు మండల తాసిల్దార్ రత్న రాధిక అన్నారు సోమవారం పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయంలో . ఓటర్ల జాబితాను ప్రతి బి ఎల్ ఓ ల కు అందజేశారు ప్రజలు అందరుకూడా వారికీ సంబంధించిన బి ఎల్ ఓ లను సంప్రధించి తమ ఓటు వుందో లేదో చూసుకొని లేని ఓటు లేని యెడల ఫారం -6 ఆన్లైన్ ద్వారా సమర్పించవలసిందగీగా కోరడమైంది. వీరి వెంట ఎన్నికల ఉప తహసీల్దార్ రమణమ్మ ఎన్నికల సీనియర్ సహాయకులు వెంకటరమణ బిఎల్ ఓ లు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు



# పేదలకు నాణ్యమైన బియ్యం సరఫరా

-పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక ఊరట: ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య



చీరాల ఆగస్టు 3 వార్త సాక్ష్యం

పేద, మధ్యతరగతి కుటుంబాలకు తక్కువ ధరలో నాణ్యమైన బియ్యం అందించి వారి ఆర్థిక భారాన్ని తగ్గించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నాణ్యమైన బియ్యం సరఫరా కౌంటర్లను చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు మద్దులూరి మాల కొండయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 115 రైతు బజార్లు, రైస్ మిల్లుల వద్ద మొత్తం 500 బియ్యం సరఫరా కౌంటర్లను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ఈ కౌంటర్ల ద్వారా నాణ్యమైన బియ్యం తక్కువ ధరకు అందుబాటులోకి రావడంతో పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నాణ్యమైన బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ కౌతువరపు జనార్ధన్, ఆర్‌డీఓ నరసింహారావు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు, వినియోగదారులు పాల్గొన్నారు.

# యువతకు ఉపాధి



రేపల్లె ఆగస్టు 3 వార్త సాక్ష్యం

స్థానిక శారద ఐటీఐలో నిర్వహించిన జాబ్ మేళాకు విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించింది. ఈ జాబ్ మేళాలో ప్రముఖ బహుళజాతి సంస్థలు మాక్విన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, యాన్మార్ ట్రాక్టర్ ఇంజన్ మ్యానుఫ్యాక్చరింగ్ ప్రైవేట్ లిమిటెడ్, ఎన్ఎస్ ఇన్‌స్ట్రుమెంట్స్ సంస్థలు పాల్గొని అభ్యర్థులను ఎంపిక చేశాయి. శ్రీ సిటీ (నెల్లూరు జిల్లా)కు చెందిన ఈ సంస్థల తరఫున ప్రతినిధి బాలకుమార్ హాజరయ్యారు.శారద ఐటీఐలో ఎలక్ట్రికల్, ఫిట్టర్, డీజిల్ మెకానిక్ ట్రేడ్స్ పూర్తి చేసిన 18 మంది విద్యార్థులు ఇంటర్వ్యూలకు హాజరుకాగా, వారిలో 13 మంది వివిధ విభాగాల్లో ఎంపికయ్యారు. ఎంపికైన వారిలో ఐదుగురు అప్రెంటిస్‌గా, ఎనిమిది మంది నేరుగా ఉద్యోగాల్లో చేరేందుకు ఆసక్తి వ్యక్తం చేశారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.20 వేల వేతనం, అప్రెంటిస్‌లకు రూ.16 వేల స్టైఫండ్‌తో పాటు విధి సమయంలో భోజన సౌకర్యం, రవాణా సదుపాయాన్ని కంపెనీ యాజమాన్యం కల్పించనున్నట్లు ప్రతినిధులు తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. కళాశాల కరస్పాండెంట్ బడుగు వెంకటనారాయణ, ప్రిన్సిపాల్ బడుగు జ్యోత్స్న, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ మండే ప్రసాద్, అధ్యాపకులు అన్నం హరీష్, ఈ. సుధా, కళాశాల చైర్మన్ బడుగు శారద, అధ్యాపక బృందం, అభ్యర్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు చౌక ధరలో నాణ్యమైన బియ్యం

బాపట్ల ఆగస్టు 3 వార్త సాక్ష్యం



రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజలకు తక్కువ ధరలకు నిత్యావసరాలు అందించే కార్యక్రమంలో భాగంగా, బాపట్ల రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న రైస్ మిల్లర్స్ అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్‌లో తగ్గించిన ధరలకే బియ్యం విక్రయ కార్యక్రమాన్ని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రారంభించి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజలపై పెరుగుతున్న జీవన వ్యయ భారం తగ్గించేందుకు రాష్ట్రవ్యాప్తంగా 115 రైతు బజార్ల కౌంటర్లు, 500 రైస్ మిల్లర్స్ ప్రత్యేక విక్రయ కేంద్రాల ద్వారా నాణ్యమైన బియ్యాన్ని తక్కువ ధరలకు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులైన ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆర్‌డీఓ హరి కుమార్, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ, బాపట్ల పట్టణ అధ్యక్షుడు, నాటక అకాడమీ డైరెక్టర్ మందపాటి ఆంద్రెయ, బాపట్ల జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, కూటమి నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

VARTHAA SAKSHAMU RNI Title Code: APTEL/25/A5153
వార్త సాక్ష్యం తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR
మంగళవారం 4 ఆగష్టు 2026

## రైతులకు రాజముద్ర పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిన

**-945 మంది రైతులకు రాజముద్రతో పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ..**



భట్టిప్రోలు ఆగస్టు 3 వార్త సాక్ష్యం

రైతుల భూ హక్కుల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, రైతుల ప్రయోజనాలే ప్రభుత్వ ధ్యేయమని వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబు అన్నారు. భట్టిప్రోలు మండలం రాచూరు స్వర్ణ సచివాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పల్లెకోన గ్రామానికి చెందిన 945 మంది అర్హులైన రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్‌పుస్తకాలను ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రామ స్థాయిలోనే రైతులకు పారదర్శకమైన సేవలు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. రైతుల భూములపై చట్టబద్ధమైన హక్కులను మరింత బలోపేతం చేయడంతో పాటు భూసంబంధిత వ్యవహారాల్లో పారదర్శకత పెంపొందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.”మీ భూమి -- మీ హక్కు” అనే నినాదంతో ఎలాంటి వ్యక్తిగత ఫొటోలు లేకుండా ప్రభుత్వ రాజముద్రతో మాత్రమే పట్టాదారు పాస్‌పుస్తకాలను అందజేయడం ద్వారా ప్రభుత్వం రైతుల పట్ల నిష్పక్షపాత వైఖరిని చాటుతోందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ పాస్‌పుస్తకాల ద్వారా రైతులు బ్యాంకు రుణాలు, సబ్సిడీలు, ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను మరింత సులభంగా పొందగలరని వివరించారు. రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీతో భూ వివాదాలు తగ్గడంతో పాటు రైతుల్లో ప్రభుత్వంపై విశ్వాసం, భరోసా మరింత పెరుగుతుందని ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రైతులు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ, భూమి యాజమాన్యంపై స్పష్టత రావడం తమకు ఎంతో ప్రయోజనకరమని తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, రైతులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించిన ఆయుష్ శాఖ

పర్చూరు, ఆగస్టు 3 వార్త సాక్ష్యం



పర్చూరు మండలం నూతలపాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులపై సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప్పుటూరు ప్రభుత్వ హోమియో వైద్యులు డాక్టర్ దాసరి చంద్రశేఖర్ మాట్లాడుతూ బ్యాక్టీరియా, వైరస్, ఫంగస్, దోమలు, ఈగల ద్వారా డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, డయేరియా, జలుబు, ఇన్ఫ్లుఎంజా వంటి సీజనల్ వ్యాధులు వ్యాపిస్తాయని తెలిపారు. చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవడం, కాచి చల్లార్చిన నీరు తాగడం, పరిశుభ్రమైన ఆహారం తీసుకోవడం, పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూడడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారా వ్యాధులను నివారించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో నూతలపాడు ప్రభుత్వ ఆయుర్వేద వైద్యులు డాక్టర్ దేవరకొండ శ్రీనివాసరావు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ బోల్తా.. రైతుకూలీ మృతి





కాకుమాను, ఆగస్టు 3 వార్త సాక్ష్యం

కాకుమాను మండలం రేటూరు గ్రామానికి చెందిన ఉప్పిరెట్ల రాజేంద్రప్రసాద్ ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందిన ఘటనపై కాకుమాను పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసుల వివరాల ప్రకారం.. ఆగస్టు 2న సాయంత్రం రేటూరు శివారులోని జమ్ములపాలెం బ్రిడ్జి సమీపంలో పొలం నుంచి ట్రాక్టర్‌పై తిరిగి వస్తుండగా టైర్లు జారిపోవడంతో ట్రాక్టర్ కాల్వలో బోల్తాపడింది. ఈ ప్రమాదంలో ట్రాక్టర్ కింద చిక్కుకుని రాజేంద్రప్రసాద్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య ఉప్పిరెట్ల వెంకాయమ్మ ఫిర్యాదు మేరకు కాకుమాను పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఆధ్వర్యంలో కానాల గ్రామంలో ఇంటింటికీ చంద్రన్న సంక్షేమం





**-ప్రజల ముంగిటకు కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు**

**-ఏపీ రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్**

నంద్యాల.ఆగష్టు 3 వార్త సాక్ష్యం

నంద్యాల మండల పరిధిలోని కానాల గ్రామంలో గ్రామ టిడిపి నాయకుల ఆధ్వర్యంలో జరిగిన “ఇంటింటికి తెలుగుదేశం” కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు . ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల వివరాలతో రూపొందించిన కరపత్రాలను ప్రజలకు అందజేస్తూ, వారి సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం ద్వారా ప్రజలతో నేరుగా మమేకమై, చంద్రన్న ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి కుటుంబానికి ఎలా చేరుతున్నాయో తెలుసుకోవడంతో పాటు ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమంలో ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు. యువత భవిష్యత్తు, పేదల సంక్షేమం, మహిళల సాధికారత, విద్య, ఉపాధి, మౌలిక వసతుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. చంద్రన్న సంక్షేమ పాలనపై ప్రజల్లో విశ్వాసం మరింత పెరిగిందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కి నంద్యాల ప్రజలు తమ పూర్తి మద్దతు తెలియజేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పిట్టల మదర్సా , సొసైటీ డైరెక్టర్ బాలమదిలేటి, మాజీ సర్పంచ్ పిడి ఉసేని, లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి బాబు, మండల జనరల్ సెక్రెటరీ పిట్టల అనీఫ్, బుగ్గ రామేశ్వరం టెంపుల్ చైర్మన్ కిరణ్ కుమార్ రెడ్డి, విజయ శేఖర్ రెడ్డి, ప్రదీప్ కుమార్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సాయిబాబా, ఉప్పు వెంకటేశ్వర్లు, మెహతాబ్, శ్రీనివాసులు, ప్రేమ్ నాథ్ రెడ్డి, నంద్యాల మండల టిడిపి కన్వీనర్ మునగాల విశ్వనాథ్ రెడ్డి, జిల్లా పార్టీ సెక్రటరీ రాజేష్ (బుజ్జి), పోలూరు సొసైటీ చైర్మన్ చంద్రమౌళి రెడ్డి , వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఇంటింటికీ తెలుగు దేశం ప్రజల్లోకి ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు

**-సంక్షేమ పథకాలతో వివరిస్తూ ఎమ్మెల్యే ముందుకు...**

**-యేట్రవారిపాలెంలో వైభవంగా ‘ఇంటింటికీ ప్రచారం...**

కర్లపాలెం



కర్లపాలెం మండలం యేట్రవారిపాలెంలో కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించే “2 ఏళ్ల నమ్మకం -- సంక్షేమం, అభివృద్ధి” ప్రచారాన్ని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు సోమవారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుని ప్రభుత్వ విజయాలను వివరించారు. యేట్రవారిపాలెంలో ప్రజలతో మమేకమైన ఎమ్మెల్యే కర్లపాలెం మండలం యేట్రవారిపాలెం గ్రామంలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపట్టిన “2 ఏళ్ల నమ్మకం -- సంక్షేమం, అభివృద్ధి.. ఇంటింటికీ తెలుగుదేశం” ప్రచార కార్యక్రమం ఘనంగా జరిగింది. బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై రూపొందించిన కరపత్రాలను ప్రజలకు స్వయంగా అందజేశారు. ప్రభుత్వం చేపట్టిన పలు ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, గ్రామీణ ప్రాంతాల్లో అమలవుతున్న పనులను వివరించి ప్రజల అభిప్రాయాలను ఎమ్మెల్యే తెలుసుకున్నారు. గ్రామస్తులు పలు స్థానిక సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ, “కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోంది. ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించాం. బాపట్ల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోంది. ప్రజల విశ్వాసాన్ని మరింత బలపరుస్తూ అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తాం” అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు షేక్ బాజీ, గ్రామ పార్టీ అధ్యక్షుడు యేట్రా రెడంకా రెడ్డి, బాపట్ల పార్లమెంట్ వైస్ ప్రెసిడెంట్ మద్దాల ముసలయ్య, జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి, కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఈ నెల 7న చీరాలకు సీఎం చంద్రబాబు

**-జాతీయ చేనేత దినోత్సవ ఏర్పాట్లు పూర్తి చేయాలి: కలెక్టర్**

**-అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశం**

బాపట్ల



ఈ నెల 7న చీరాలలో జరిగే రాష్ట్రస్థాయి జాతీయ చేనేత దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరుకానున్న నేపథ్యంలో ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ ఆదేశించారు. ఈ నెల 7న జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా బాపట్ల జిల్లా చీరాలలో నిర్వహించే రాష్ట్రస్థాయి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని న్యూ వీసీ హాల్‌లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నిర్వహించే ‘నేతన్న సేవ’ కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరుకానున్నందున ఎలాంటి లోటు పాట్లు లేకుండా ముందస్తు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. కార్యక్రమానికి కేవలం మూడు రోజులే సమయం ఉన్నందున ప్రతి శాఖకు అప్పగించిన బాధ్యతలను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. వేదిక ఏర్పాటు, ట్రాఫిక్ నియంత్రణ, భద్రత, పారిశుద్ధ్యం, తాగునీరు, విద్యుత్, వైద్య సదుపాయాలు, పార్కింగ్, తాత్కాలిక మౌలిక వసతులు, చేనేత ప్రదర్శనల ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమానికి సుమారు 5 వేల మంది చేనేత కార్మికులు హాజరయ్యే అవకాశం ఉన్నందున అన్ని ఏర్పాట్లు అత్యున్నత ప్రమాణాలతో ఉండాలని అన్నారు. చీరాల చేనేతకు అంతర్జాతీయ స్థాయిలో మరింత గుర్తింపు తీసుకొచ్చే అవకాశంగా ఈ కార్యక్రమాన్ని భావించాలని, జిల్లాకు మంచి పేరు తీసుకొచ్చేలా ప్రతి శాఖ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమ నిర్వహణ కోసం జాయింట్ కలెక్టర్‌ను ఓవరాల్ ఇన్‌చార్జిగా, జిల్లా ఎస్పీని కాన్వాయ్, భద్రత ఇన్‌చార్జిగా, చీరాల ఆర్డీవోను ప్రజావేదిక ఇన్‌చార్జిగా, బాపట్ల ఆర్డీవోను హెలిప్యాడ్ ఇన్‌చార్జిగా, రేపల్లె ఆర్డీవోను పార్కింగ్, ఆహార ఏర్పాట్ల ఇన్‌చార్జిగా నియమించినట్లు తెలిపారు. డీఎస్‌వోకు వీఐపీ, ప్రజలకు ఆహార ఏర్పాట్ల బాధ్యతలు, మేప్మా పీడీకి స్టాల్స్ ఏర్పాటు బాధ్యతలు అప్పగించినట్లు పేర్కొన్నారు. సంబంధిత శాఖలు తమ బాధ్యతలపై సమగ్ర నోట్ సిద్ధం చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఇన్‌చార్జి డీఆర్వో, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లవన్న, బాపట్ల ఆర్డీవో ఏ. హరికుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

VARTHAA SAKSHAMU RNI Title Code: APTEL/25/A9153
వార్త సాక్ష్యం
తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR



# బిజినెస్

## యూపీఐలో పెద్ద మార్పు.. ఇక ప్రతి చెల్లింపూ ఒక్క క్లిక్‌తో కాదు!



యూపీఐ చెల్లింపుల్లో త్వరలో కొత్త భద్రతా విధానం అమల్లోకి వచ్చే అవకాశం ఉంది. డిజిటల్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో అనుమానాస్పద లావాదేవీలకు అదనపు నిర్ధారణ విధానాన్ని తీసుకురావాలని బ్యాంకులు భారతీయ రిజర్వ్ బ్యాంక్‌కు (ఆర్‌బీఐ) ప్రతిపాదించాయి. దీనికి ఆమోదం లభిస్తే ప్రమాద సూచనలు ఉన్న కొన్ని యూపీఐ చెల్లింపులు ఒక్క క్లిక్‌తో పూర్తికావు. వినియోగదారుడి నుంచి మరోసారి స్పష్టమైన అంగీకారం తీసుకున్న తర్వాతే లావాదేవీ పూర్తవుతుంది. బ్యాంకుల ప్రతిపాదన ప్రకారం.. మోసాల గుర్తింపు వ్యవస్థ ఏదైనా లావాదేవీని అనుమానాస్పదంగా గుర్తిస్తే వినియోగదారుడి స్క్రీన్‌పై "వం/చీశీ' నిర్ధారణ సందేశం కనిపిస్తుంది. వినియోగదారుడు "Yes' ఎంచుకున్న తర్వాతే చెల్లింపు పూర్తవుతుంది. సాధారణ యూపీఐ లావాదేవీలకు ఈ అదనపు దశ ఉండదు. ప్రమాద సూచనలు కనిపించిన సందర్భాల్లో మాత్రమే ఇది అమల్లోకి వస్తుంది. ఇటీవల కాలంలో యూపీఐ మోసాలు వేగంగా పెరుగుతున్నాయి. సైబర్ నేరగాళ్లు ఫోన్ కాల్స్, మెసేజ్‌లు, నకిలీ కస్టమర్ కేర్ పేరుతో వినియోగదారులను మోసగించి డబ్బు బదిలీ చేయిస్తున్నారు. యూపీఐ చెల్లింపులు వెంటనే పూర్తవడం వల్ల డబ్బు వెళ్లిపోయిన తర్వాతే చాలామందికి మోసం జరిగిన విషయం తెలుస్తోంది. ఇలాంటి ఘటనలను తగ్గించేందుకు చెల్లింపునకు ముందు కాసేపు ఆలోచించే అవకాశం కల్పించడమే ఈ ప్రతిపాదన వెనుక ఉద్దేశమని బ్యాంకులు భావిస్తున్నాయి. అయితే అన్ని భారీ విలువ గల లావాదేవీలపై తప్పనిసరిగా ఆలస్యం విధించడం లేదా కూలింగ్ పీరియడ్ పెట్టడాన్ని బ్యాంకులు వ్యతిరేకిసున్నాయి. అలా చేస్తే యూపీఐ ప్రధాన బలమైన వేగం, సౌలభ్యం దెబ్బతింటాయని చెబుతున్నాయి. అందుకే ప్రతి లావాదేవీకి కాకుండా ప్రమాద సూచనలు ఉన్న వాటికే అదనపు నిర్ధారణ ఉండాలని సూచించాయి.

## వాహనాలు పరస్పరం మాట్లాడుకునేలా- అత్యాధునిక భద్రతా వ్యవస్థకు కేంద్రం ప్రతిపాదన



రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. వాహనాల మధ్య నేరుగా సమాచారం పంచుకునే వెహికల్ టు వెహికల్ (M2M) కమ్యూనికేషన్ వ్యవస్థను దశలవారీగా అమలు చేయాలని రోడ్డు రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ సోమవారం ముసాయిదా నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ సాంకేతికత అమల్లోకి వస్తే వేగం, దిశ, స్థానం వంటి వివరాలను వాహనాలు ఒకదానితో మరోటి పంచుకుని ప్రమాదాలపై ముందుగానే హెచ్చరికలు ఇవ్వగలవు. ప్రతిపాదన ప్రకారం 2027 అక్టోబర్ 1 నుంచి తయారయ్యే వీ2వీ సదుపాయం ఉన్న వాహనాలు ఏఐఎస్-230 ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలి. 2028 అక్టోబర్ 1 నుంచి ఎల్, ఎం, ఎన్ కేటగిరీల్లోని అన్ని వాహనాలకు ఈ వ్యవస్థ తప్పనిసరి చేయాలని కేంద్రం ప్రతిపాదించింది. కొత్త నిబంధనల అమలుకు ముందు వాహన తయారీ సంస్థలు, ఇతర భాగస్వాములు అవసరమైన ఏర్పాట్లు చేసుకునేందుకు తగిన సమయం కల్పించేందుకే దశలవారీ అమలు విధానాన్ని ఎంచుకున్నట్లు మంత్రిత్వ శాఖ తెలిపింది. M2M సాంకేతికతతో సమీపంలో ఉన్న వాహనాలు వేగం, స్థానం, ప్రయాణ దిశ, వేగం పెరగడం లేదా తగ్గడం వంటి సమాచారాన్ని తక్షణమే పరస్పరం పంచుకుంటాయి. దీంతో ముందున్న వాహనం ఒక్కసారిగా బ్రేక్ వేయడం, ఢీకొనే ప్రమాదం, అసురక్షిత లేన్ మార్పు, అత్యవసర సేవల వాహనం సమీపిస్తున్న సందర్భాల్లో డ్రైవర్‌కు ముందుగానే హెచ్చరిక అందుతుంది. ఈ వ్యవస్థ కంటికి కనిపించని దూరంలో ఉన్న వాహనాల సమాచారాన్ని కూడా అందించగలదని కేంద్రం పేర్కొంది. ప్రస్తుతం ఉన్న భద్రతా వ్యవస్థలు, అడ్వాన్స్‌డ్ డ్రైవర్ అసిస్టెన్స్ సిస్టమ్స్ (ఏడీఏఎస్) సామర్థ్యాన్ని ఇది మరింత పెంచుతుందని వివరించింది. దీంతో ప్రమాదాలను ముందుగానే అరికట్టడం సులభమవుతుందని అభిప్రాయపడింది.

## ఫుడ్ డెలివరీలోకి ఫ్లిప్‌కార్ట్.. జొమాటో, స్విగ్గీకి గట్టి పోటీ!







ఈ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ ఇప్పుడు ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ రంగంలోకి ప్రవేశించేందుకు సిద్ధమైంది. వాల్‌మార్ట్ యాజమాన్యంలోని ఈ సంస్థ, ఆగస్టు 15 నాటికి బెంగళూరులో తమ ఫుడ్ డెలివరీ సేవలను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటికే మార్కెట్లో ఆధిపత్యం చెలాయిస్తున్న జొమాటో, స్విగ్గీ వంటి సంస్థలకు గట్టి పోటీ ఇచ్చేలా, రెస్టారెంట్లకు ఆకర్షణీయమైన ఆఫర్లతో ఫ్లిప్‌కార్ట్ ముందుకు వస్తోంది.

**-కేవలం 10శాతం కమిషన్ వసూలు**

ప్రస్తుతం ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్‌లు రెస్టారెంట్ల నుంచి 16 నుంచి 30 శాతం వరకు కమిషన్ వసూలు చేస్తుండగా, ఫ్లిప్‌కార్ట్ మాత్రం కేవలం 10 శాతం కమిషన్‌కే సేవలు అందించాలని నిర్ణయించింది. ఈ తక్కువ కమిషన్ విధానం రెస్టారెంట్లకు భారీ ఉపశమనం కలిగించనుంది. ఇప్పటికే బెంగళూరు వ్యాప్తంగా రెస్టారెంట్లను తమ ప్లాట్‌ఫామ్‌పైకి చేర్చుకునే (ఆన్‌బోర్డింగ్) ప్రక్రియను ఫ్లిప్‌కార్ట్ ప్రారంభించింది. కార్యకలాపాల సంసిద్ధతను కూడా పరీక్షిస్తున్నట్లు రెస్టారెంట్ భాగస్వాములు తెలిపారు. ఈ సేవలు ఫ్లిప్‌కార్ట్ ప్రధాన యాప్‌తో పాటు ప్రత్యేకంగా రూపొందించిన ఫుడ్ డెలివరీ యాప్‌లో కూడా అందుబాటులోకి రానున్నాయి. ఈ సేవలను ఫ్లిప్‌కార్ట్ ప్రభుత్వ మద్దతు ఉన్న 'ఓపెన్ నెట్‌వర్క్ ఫర్ డిజిటల్ కామర్స్' (ఓఎన్‌డీసీ) వేదికగా నిర్మిస్తోంది. దీనివల్ల వ్యాపారులకు ఖర్చులు తగ్గడంతో పాటు దశలవారీగా సేవలను విస్తరించేందుకు వీలవుతుంది. తొలుత బెంగళూరులో సేవలు ప్రారంభించి, వినియోగదారుల స్పందన ఆధారంగా మార్పులు చేసి, ఆ తర్వాత ఇతర నగరాలకు విస్తరించాలని కంపెనీ భావిస్తోంది. గతంలో 'ఫ్లిప్‌కార్ట్ మినిట్స్' సేవలకు కూడా ఇదే తరహా వ్యూహాన్ని అనుసరించింది. తక్కువ యూజర్ బేస్‌తో నియంత్రిత పద్ధతిలో ఫుడ్ డెలివరీలోకి ప్రవేశిస్తామని ఫ్లిప్‌కార్ట్ గ్రూప్ సీఈఓ కళ్యాణ్ కృష్ణమూర్తి గతంలోనే సంకేతాలు ఇచ్చారు. ఫ్లిప్‌కార్ట్ రాకతో జొమాటో, స్విగ్గీల ఆధిపత్యానికి సవాల్ ఎదురుకానుంది. ఇప్పటికే తక్కువ కమిషన్ మోడల్‌తో రాపిడోకు చెందిన 'ఓన్లీ' కూడా మార్కెట్లో ఉంది. ఫ్లిప్‌కార్ట్ వంటి పెద్ద సంస్థ రంగంలోకి దిగడంతో కమిషన్లు, ధరలపై పోటీ మరింత తీవ్రమవుతుందని మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ-కామర్స్, క్విక్ కామర్స్‌కు అతీతంగా తమ వినియోగదారుల పర్యావరణ వ్యవస్థను విస్తరించాలనే ఫ్లిప్‌కార్ట్ విస్తృత వ్యూహంలో ఈ చర్య ఒక భాగం.

## అమెరికా క్రికెటర్ అఖిలేశ్ రెడ్డిపై ఐసీసీ నిషేధం- ఎందుకంటే..!



అంతర్జాతీయ క్రికెట్‌లో మరో అవినీతి ఉదంతం కలకలం రేపింది. అమెరికా (యూఎస్ఏ) క్రికెటర్ బౌడుగం అఖిలేశ్ రెడ్డిపై అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) ఎనిమిదేళ్ల పాటు నిషేధం విధించింది. 2025లో జరిగిన అబుదాబి టీ10 లీగ్‌లో అఖిలేశ్ రెడ్డి అవినీతి నిరోధక నియమావళిని ఉల్లంఘించినట్లు తేలడంతో ఐసీసీ ఈ కఠిన చర్యలు తీసుకుంది. ఈ నిషేధం 2025 నవంబర్ 21 నుంచే అమల్లోకి వచ్చినట్లు ఐసీసీ వెల్లడించింది. ఐసీసీ యాంటీ కరప్షన్ ట్రైబ్యునల్ విచారణలో అఖిలేశ్ రెడ్డిపై మూడు ప్రధాన ఆరోపణలు రుజువయ్యాయి. టీ10 లీగ్‌లో మ్యాచ్ ఫలితాన్ని ప్రభావితం చేసేందుకు ప్రయత్నించడం, సహచర ఆటగాడిని ఉద్దేశపూర్వకంగా ఎక్కువ పరుగులు ఇవ్వాలని కోరడం, విచారణను అడ్డుకునే ఉద్దేశంతో తన ఫోన్‌లోని వాట్సాప్ సందేశాలు, కాల్ లాగ్‌లను డిలీట్ చేయడం వంటి నేరాలకు పాల్పడినట్లు ట్రైబ్యునల్ నిర్ధారించింది. 2025 నవంబర్ 19న అస్పిన్ స్టాలియన్స్ జట్టు తమ తొలి మ్యాచ్ ఆడటానికి ముందురోజు, అఖిలేశ్ రెడ్డి హోటల్ గదిలో తన సహచర బౌలర్‌ను కలిసి, ఎక్కువ పరుగులు ఇవ్వాలని కోరాడు. టీమ్ మేనేజ్‌మెంట్ సూచన మేరకే తాను ఇలా అడుగుతున్నట్లు అతడిని నమ్మించే ప్రయత్నం చేశాడు. అయితే, సదరు ఆటగాడు ఇందుకు నిరాకరించి, ఈ విషయాన్ని వెంటనే ఐసీసీ యాంటీ కరప్షన్ యూనిట్ దృష్టికి తీసుకెళ్లాడు. విచారణలో భాగంగా ఫోన్‌లోని డేటాను డిలీట్ చేయడంపై అఖిలేశ్ ఇచ్చిన వివరణలను ట్రైబ్యునల్ తోసిపుచ్చింది. 26 ఏళ్ల అఖిలేశ్ రెడ్డి అమెరికా తరఫున ఇప్పటివరకు నాలుగు టీ20 మ్యాచ్‌లు ఆడాడు.

## అంతర్జాతీయ వేదికపై కశ్మీరీ ఎంఎంఏ ఫైటర్ సత్తా.. ఛాంపియన్‌కు చుక్కలు చూపిన ఓవైస్ యాకూబ్




అంతర్జాతీయ మిక్స్‌డ్ మార్షల్ ఆర్ట్స్ (ఎంఎంఏ) యవనికపై ఓ భారతీయ యువకుడు సంచలనం సృష్టించాడు. జమ్మూ కశ్మీర్‌కు చెందిన ఓవైస్ యాకూబ్, బల్గేరియాలో జరిగిన ప్రతిష్ఠాత్మక బ్రేవ్ సీఎఫ్ 107 ఈవెంట్‌లో అద్భుత విజయాన్ని నమోదు చేశాడు. ఇప్పటివరకు ఓటమి ఎరుగని, రెండుసార్లు ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన బల్గేరియా ఫైటర్ డెల్యన్ జార్జివ్‌ను మట్టికరిపించి చరిత్ర సృష్టించాడు. ఈ విజయం పట్ల జమ్మూ కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా హర్షం వ్యక్తం చేస్తూ ఓవైస్‌కు అభినందనలు తెలిపారు. ఒమర్ అబ్దుల్లా కార్యాలయం 'ఎక్స్' వేదికగా ఈ విషయాన్ని వెల్లడించింది. "బల్గేరియాలో అజేయ ప్రపంచ ఛాంపియన్‌ను ఓడించి అద్భుత విజయం సాధించిన జమ్మూ కశ్మీర్ ఎంఎంఏ ఫైటర్ ఓవైస్ యాకూబ్‌కు ముఖ్యమంత్రి అభినందనలు తెలిపారు. ఇది జమ్మూ కశ్మీర్‌తో పాటు దేశానికే గర్వకారణం. భవిష్యత్తులోనూ అతను మరిన్ని విజయాలు సాధించి, అంతర్జాతీయ వేదికపై దేశ కీర్తిని ఇనుమడింపజేయాలని ఆకాంక్షించారు" అని పేర్కొంది. ఆగస్టు 1న బల్గేరియాలోని బుర్గాస్ ఎరీనాలో జరిగిన ఈ పోరులో ఓవైస్ పూర్తి ఆధిపత్యం ప్రదర్శించాడు. మొదటి రౌండ్ ప్రారంభమైన కేవలం 4 నిమిషాల్లోనే టెక్నికల్ నాకౌట్ (టీకేఓ) ద్వారా డెల్యన్ జార్జివ్‌ను ఓడించి తన కెరీర్‌లో చిరస్మరణీయ విజయాన్ని అందుకున్నాడు. ఈ ఓటమితో జార్జివ్ కెరీర్‌లో తొలి పరాజయం నమోదైంది. దక్షిణ కశ్మీర్‌లోని పుల్వామా జిల్లా మురాన్ గ్రామానికి చెందిన ఓవైస్, ఈ పోరులో అద్భుతమైన నిలకడ, పట్టుదల, సాంకేతిక నైపుణ్యాన్ని ప్రదర్శించి అందరి మన్ననలు పొందాడు. విజయం అనంతరం ఓవైస్ యాకూబ్ మాట్లాడుతూ.. "ఈ విజయం నాకు సర్వస్వం. నా కుటుంబం, జమ్మూ కాశ్మీర్ ప్రజలు, యావత్ దేశం ఆశలను మోస్తూ నేను బరిలోకి దిగాను. అజేయ ప్రపంచ ఛాంపియన్‌ను ఓడించడం ఒక కల నిజమైన క్షణం. అయితే ఇది ఆరంభం మాత్రమే. మరింత కష్టపడి పనిచేసి, ప్రపంచ వేదికపై గర్వంగా భారతదేశానికి ప్రాతినిధ్యం వహిస్తూ మరిన్ని విజయాలు సాధిస్తాను" అని అన్నాడు. గతంలో కశ్మీర్ నుంచి పలువురు రెజ్లర్లు జాతీయ స్థాయిలో రాణించినప్పటికీ, ఎంఎంఏ క్రీడలో ఓవైస్ సాధించినటువంటి అంతర్జాతీయ మైలురాయిని ఇంతవరకు ఎవరూ చేరుకోలేదు.

# స్పోర్ట్స్

## అండర్-19 టీమిండియాతో తలపడనున్న ఆసీస్ కుర్రాళ్లు.. జట్టులో భారత సంతతి సంచలనం నీల్ పటేల్



భారత అండర్-19 జట్టుతో తలపడేందుకు ఆస్ట్రేలియా తమ 16 మంది సభ్యులతో కూడిన అండర్-19 జట్టును ప్రకటించింది. వచ్చే నెలలో జరగనున్న ఈ పర్యటనలో భారత సంతతికి చెందిన యువ సంచలనం నీల్ పటేల్‌కు చోటు దక్కడం విశేషం. ఈ టూర్‌లో భాగంగా ఆస్ట్రేలియా జట్టు టీమిండియా అండర్-19తో రాజ్‌కోట్, అహ్మదాబాద్ వేదికలుగా మూడు 50 ఓవర్ల మ్యాచ్‌లు, రెండు నాలుగు రోజుల మ్యాచ్‌లు ఆడనుంది. ఫాస్ట్ బౌలర్లు విల్ బైరమ్, కాసే బార్టన్‌లు ఈ జట్టు పేస్ దళాన్ని నడిపించనున్నారు. ఈ పర్యటనలో అందరి దృష్టినీ ఆకర్షిస్తున్న ఆటగాడు నీల్ పటేల్. యూనివర్సిటీ ఆఫ్ న్యూ సౌత్ వేల్స్ (యూఎన్ఎస్‌డబ్ల్యూ) క్రికెట్ క్లబ్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న నీల్, కేవలం 16 ఏళ్ల వయసులోనే సిడ్నీ ప్రీమియర్ క్రికెట్ ఫస్ట్ గ్రేడ్‌లో ఒకే క్యాలెండర్ ఇయర్‌లో 1000కి పైగా పరుగులు చేసి రికార్డు సృష్టించాడు. ఇంత చిన్న వయసులోనే ఈ ఘనత సాధించిన అతికొద్ది మంది ఆటగాళ్లలో ఒకడిగా నిలిచి సెలక్టర్ల దృష్టిని ఆకర్షించాడు. ఇప్పుడు భారత గడ్డపై తన ప్రతిభను నిరూపించుకునేందుకు సిద్ధమవుతున్నాడు. జట్టులోని ఇతర ముఖ్య ఆటగాళ్లలో విల్ బైరమ్, కాసే బార్టన్‌లు ఉన్నారు. ఈ ఏడాది జింబాబ్వేలో జరిగిన అండర్-19 ప్రపంచకప్‌లో ఆస్ట్రేలియా జట్టుకు ప్రాతినిధ్యం వహించినది వీరిద్దరే కావడం గమనార్హం. ఆ టోర్నీలో 17 ఏళ్ల బైరమ్ కేవలం 10.50 సగటుతో 10 వికెట్లు పడగొట్టి అద్భుతంగా రాణించాడు. బార్టన్ కూడా నాలుగు వికెట్లతో ఆకట్టుకున్నాడు. అయితే, ఆ ప్రపంచకప్‌లో ఆస్ట్రేలియా సెమీ-ఫైనల్‌లో ఇంగ్లండ్ చేతిలో 27 పరుగుల తేడాతో ఓటమిపాలైంది.

VARTHAA SAKSHAMU
RNI Title Code: APTEL/25/A5153
వార్త సాక్ష్యం
తెలుగు దిన పత్రిక
Editor : SAGINALA RAVI KUMAR
మంగళవారం 4 ఆగష్టు 2026

## తొలిసారిగా బేబీ బంప్ ఫొటోలు షేర్ చేసిన సమంత.. సోషల్ మీడియాలో ఫొటోలు వైరల్!



స్టార్ హీరోయిన్ సమంత తన జీవితంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించి, అభిమానులకు మరిచిపోలేని సర్‌ప్రైజ్ ఇచ్చారు. ఇటీవల తాను గర్భవతినని వెల్లడించిన సమంత, ఇప్పుడు తొలిసారిగా బేబీ బంప్‌తో ఉన్న అధికారిక ఫొటోను పంచుకో వడంతో నెట్టింట ఆనందో త్సాహాలు వెల్లివిరిశాయి. ఈ తాజా చిత్రంలో ఆమె మస్టర్డ్ యెల్లో రంగు కేప్ గౌన్‌లో, టర్కాయిస్ డ్రాప్ ఇయర్‌రింగ్స్, స్టైలిష్ బన్ హెయిర్‌స్టైల్‌తో ఎంతో అందంగా కనిపించారు. ప్రస్తుతం ఈ ఫొటో సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతుండటంతో అభిమానులు, సినీ ప్రముఖులు ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. ఒకవైపు కెరీర్‌లో వరుస విజయాలను సాధిస్తూనే, మరోవైపు మాతృత్వపు తీపి అనుభూతిని స్వాగతించేందుకు సమంత సిద్ధమవుతున్నారు. ఇటీవల తన భర్త, దర్శకనిర్మాత రాజ్ నిడిమోరుతో కలిసి తమ తొలి బిడ్డకు స్వాగతం పలకబోతున్నట్లు ప్రకటించినప్పటి నుంచి, ఆమె వ్యక్తిగత జీవితానికి సంబంధించిన ప్రతి చిన్న అప్‌డేట్ కోసం ఫ్యాన్స్ ఎదురుచూస్తున్నారు. ఇప్పుడు ఆమె నేరుగా బేబీ బంప్ ఫొటోను షేర్ చేయడంతో అభిమానుల ఆనందానికి అవధులు లేకుండాపోయాయి. మరోవైపు, వృత్తిగత జీవితంలోనూ సమంత విజయాల పరంపర దిగ్విజయంగా కొనసాగుతోంది. ఆమె ప్రధాన పాత్రలో తెరకెక్కిన 'మా ఇంటి బంగారం' చిత్రం బాక్సాఫీస్ వద్ద ఘన విజయాన్ని సాధించింది. సమంత సోలో హీరోయిన్‌గా నటించిన చిత్రాల్లోనే అత్యధిక వసూళ్లు సాధించిన సినిమాగా ఇది సరికొత్త చరిత్ర సృష్టించింది. రాబోయే రోజుల్లో సమంత పూర్తి ఆరోగ్యంతో ఉంటూ, ఈ కొత్త జీవితంలోకి సంతోషంగా అడుగుపెట్టాలని కోరుకుంటూ నెటిజన్లు సోషల్ మీడియాలో ప్రార్థనలు, శుభాకాంక్షల వర్షం కురిపిస్తున్నారు.

# బాక్సాఫీస్ వద్ద స్పైడర్ మ్యాన్ ప్రభంజనం

## ప్రపంచవ్యాప్తంగా వసూళ్ల సునామీ




మార్వెల్ సినిమాటిక్ యూనివర్స్ నిర్మించిన 'స్పైడర్ మ్యాన్: బ్రాండ్ న్యూ డే' చిత్రం ప్రపంచ బాక్సాఫీస్ వద్ద సరికొత్త చరిత్ర సృష్టించింది. ఈ సినిమా తొలి వారాంతంలోనే ప్రపంచవ్యాప్తంగా 927 మిలియన్ డాలర్లు (సుమారు రూ. 8,830 కోట్లు) వసూళ్లతో ఆల్ టైమ్ రెండో అతిపెద్ద గ్లోబల్ ఓపెనింగ్‌గా రికార్డుల్లోకి ఎక్కింది. 2019లో విడుదలైన 'ఎవెంజర్స్: ఎండ్‌గేమ్' 1.2 బిలియన్ డాలర్ల (సుమారు రూ. 11 వేల కోట్లు) వసూళ్లతో ఇప్పటికీ అగ్రస్థానంలో కొనసాగుతోంది. టామ్ హాలండ్, జెండయా ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రం జూలై 30వ తేదీన విడుదలైంది. కేవలం అమెరికా, కెనడాల్లోనే 355 మిలియన్ డాలర్లు వసూలు చేసి, అక్కడ కూడా రెండో అతిపెద్ద డొమెస్టిక్ ఓపెనింగ్‌ను నమోదు చేసింది. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ఈ చిత్రం 572 మిలియన్ డాలర్ల భారీ కలెక్షన్లను సాధించింది. అత్యధికంగా చైనాలో 121 మిలియన్ డాలర్లు వసూలు కాగా, యూకే (49 మిలియన్ డాలర్లు), మెక్సికో (38.3 మిలియన్ల డాలర్లు), భారత్ (31.8 మిలియన్ డాలర్లు) వంటి దేశాల్లోనూ అద్భుతమైన వసూళ్లు సాధించింది. డెస్టిన్ డేనియల్ క్రెటన్ దర్శకత్వం వహించిన ఈ సినిమా సుమారు 225 మిలియన్ డాలర్ల (సుమారు రూ. 2,100 కోట్లు) భారీ బడ్జెట్‌తో తెరకెక్కింది. అయితే, విడుదలైన తొలి వారాంతంలోనే ఈ చిత్రం నిర్మాణ వ్యయాన్ని మించి భారీ లాభాల బాట పట్టింది. సానుకూల సమీక్షలు, బలమైన అడ్వాన్స్ బుకింగ్స్ ఈ సినిమా ఘన విజయానికి దోహదపడ్డాయని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఈ విజయంతో స్పైడర్ మ్యాన్ ఫ్రాంచైజీ మొత్తం వసూళ్లు 10 బిలియన్ డాలర్ల మార్కుకు మరింత చేరువయ్యాయి.



# నవ్వించడానికి వస్తున్న 'దొంగ నా కొడుకు'

## మైత్రీ మూవీ మేకర్స్ కొత్త చిత్రం




టాలీవుడ్‌లో భారీ బడ్జెట్ చిత్రాలు, స్టార్ హీరోల సినిమాలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్, ఇప్పుడు ఓ వినూత్నమైన ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. కొత్త నటీనటులు, సాంకేతిక నిపుణులతో 'దొంగ నా కొడుకు' అనే ఆసక్తికరమైన టైటిల్‌తో ఓ సినిమాను అధికారికంగా ప్రకటించింది. రాబరీ క్రైమ్ కామెడీ జానర్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రం టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్‌తోనే సోషల్ మీడియాలో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. 'Beware #DongaNaaKoduku is here to steal a few laughs' (జాగ్రత్త, దొంగ నా కొడుకు కొన్ని నవ్వులను దొంగిలించడానికి వస్తున్నాడు) అనే క్యాప్షన్‌తో ఈ చిత్రాన్ని ప్రకటించారు. ఈ సినిమాలో మౌళి కథానాయకుడిగా నటిస్తుండగా, సుస్మిత శెట్టి హీరోయిన్‌గా పరిచయం కాబోతోంది. శ్రీను కంబాల ఈ చిత్రానికి రచన, దర్శకత్వం వహిస్తున్నారు. "చవీశీబశ్రీఱ=శీఎంవీవ్ష్ట్రతీఱ" (మైత్రీని దోచుకున్న మౌళి) అనే హ్యాష్‌ట్యాగ్‌తో చేసిన ప్రచారం సినిమాపై మరింత క్యూరియాసిటీని పెంచుతోంది. భారీ చిత్రాల నిర్మాణంలో ముందుండే నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అనిల్ యెర్నేని, చెర్రీ కూడా నిర్మాణంలో భాగస్వాములుగా ఉన్నారు. ఈ చిత్రానికి సింజిత్ యర్రమిల్లి సంగీతం అందిస్తుండగా, సూర్య బాలాజీ సినిమాటోగ్రాఫర్‌గా పనిచేసు_న్నారు. శ్రీధర్ సోంపల్లి ఎడిటర్‌గా, నాగేంద్ర గువ్వల ఆర్ట్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. ప్రముఖ ఆడియో సంస్థ థింక్ మ్యూజిక్ ఈ సినిమా ఆడియో హక్కులను సొంతం చేసుకోగా, ప్రత్యాంగిర సినిమాస్ ఓవర్సీస్ హక్కులను దక్కించుకుంది. అంతేకాకుండా, దిగ్గజ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్ ఈ చిత్రానికి పోస్ట్ థియేట్రికల్ పార్ట్‌నర్‌గా ఉండటం విశేషం. విభిన్నమైన టైటిల్, ఆకట్టుకునే జానర్‌తో వస్తున్న 'దొంగ నా కొడుకు', మైత్రీ మూవీ మేకర్స్ వంటి పెద్ద బ్యానర్ అండతో ప్రేక్షకులకు పూర్తిస్థాయి వినోదాన్ని అందిస్తుందని చిత్రబృందం ధీమా వ్యక్తం చేస్తోంది.

## శూర్పణఖ పాత్రను ఎందుకు అంగీకరించారు? రకుల్ ప్రీత్ సింగ్ ఆసక్తికర సమాధానం



నితీశ్ తివారీ తెరకెక్కిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'రామాయణ'లో శూర్పణఖ పాత్రలో నటిస్తున్న రకుల్ ప్రీత్ సింగ్ తన పాత్ర ఎంపికపై స్పందించింది. సాధారణంగా ఒకే సంఘటనతో శూర్పణఖను గుర్తు చేసుకుం టారని, కానీ ఆమె పాత్రలో అంతకంటే ఎక్కువ లోతు ఉందని చెప్పింది. అలాంటి సంక్లిష్ట పాత్రలు నటిగా తనకు ఎప్పుడూ ఆసక్తిని కలిగిస్తాయని వెల్లడిం చింది. ఇటీవల రకుల్‌కు ఓ అభిమాని బహిరంగ లేఖ రాశారు. శూర్పణఖ పాత్రను అంగీకరించి నందుకు ఆమెను అభినందించింది. రామా యణంలో ఈ పాత్రను చాలామంది ఒక సంఘటనతోనే గుర్తు పెట్టుకు న్నా, కథ గమనాన్ని మలుపు తిప్పిన కీలక పాత్రల్లో శూర్పణఖ ఒకరని పేర్కొంది. ఇలాంటి పాత్రను పోషించేందుకు ప్రేరణ ఏంటని ప్రశ్నించింది. ఆ లేఖకు రకుల్ సామాజిక మాధ్యమం 'ఎక్స్' వేదికగా స్పందించింది. శూర్పణఖ పాత్రలోని సంక్లిష్టతే తనను ఎక్కువగా ఆకర్షించిందని చెప్పింది. చరిత్ర ఆమెను ఒక సందర్భంతో మాత్రమే గుర్తుంచుకుందని, కానీ ఆమె కథలో ఇంకా ఎన్నో కోణాలు ఉన్నాయని పేర్కొంది. ప్రేక్షకుల అభిప్రాయాలను సవాలు చేసే పాత్రల్లో నటించడం తనకు ఎంతో ఉత్సాహాన్ని ఇస్తుందని రకుల్ తెలిపింది. 'రామాయణ' విడుదలైన తర్వాత ప్రేక్షకులు శూర్పణఖ పాత్రను కొత్త కోణంలో అర్థం చేసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేసింది. నితీశ్ తివారీ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని నమిత్ మల్హోత్రా ప్రైమ్ ఫోకస్ స్టూడియోస్, డీఎన్‌ఈజీ సంస్థలు, యశ్‌కు చెందిన మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్‌తో కలిసి నిర్మిస్తున్నాయి. 'రామాయణ: పార్ట్--1' వచ్చే ఏడాది దీపావళి సందర్భంగా ప్రేక్షకుల ముందుకు రానుంది.

PRINTED ,PUBLISHED ,OWNED BY VARTHAA SAKSHAMU NEWS .Regd no:APTEL/25/A5153, EDITOR :S.RAVI KUMAR, 32-3-1, SPG PALEM, ATMAKURU, KURNOOL ANDHRAPRADESH,-518422.